RNI NO. TELTEL/2022/83470

manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మల్లె నాగిరెడ్డి



2లో

## హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన



2లో

## ఒడిశా కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ మాఝీ

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 2. సంచిక :265 | బుధవారం 12 జూన్ 2024 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



2లో

## సెలవులకు టాటా.. ఇక బడిబాట!

- నేడు పాఠశాలల పునఃప్రారంభం
- విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు
- తొలిరోజే పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేత

రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం తెరచుకోనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు 48 రోజుల అనంతరం బడిబాట పట్టనున్నారు.

"ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15లోగా తెలంగాణలో రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు సమావేశంలో సీఎం రేవంత్,ఉపముఖ్యమంత్రి భట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి"

# ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే



2లో

### తెలుగు రాష్ట్రాలకు నిధులు తేవాలి
### కేంద్ర మంత్రులకు సీఎం శుభాకాంక్షలు

కేంద్రం నుంచి తెలుగు రాష్ట్రాలకు అధికంగా నిధులు, పథకాలు, ప్రాజెక్టుల మంజూరుకు కృషి చేయాలని కేంద్రమంత్రులుగా నియమితులైన తెలంగాణ, ఏపీ ఎంపీలను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రెండు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, కె.రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మలకు ఆయన 'ఎక్స్'లో శుభాకాంక్షలు తెలిపారు. విభజన చట్టంలోని అంశాల అమలుకు కృషి చేయాలని ఆయన వారికి సూచించారు.

## కేసీఆర్‌కు కమిషన్ నోటీసు



2లో

యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీసగఢ్ నుంచి కరెంటు కొనుగోలు ఒప్పందం అంశాల్లో తీసుకున్న నిర్ణయాలపై మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ నోటీసు జారీచేసింది.యాదాద్రి, భద్రాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీసగఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంపై 15లోపు సమాధానాలు పంపాలని నిర్దేశం

- భద్రాద్రిలో సబ్‌క్రిటికల్ టెక్నాలజీతో ఏటా రూ.300 కోట్ల నష్టం
- ఛత్తీస్‌గఢ్‌లో ప్లాంటు నిర్మాణం పూర్తికాకుండానే ఆ రాష్ట్రంతో విద్యుత్ కొనుగోలు ఒప్పందం
- మీడియా సమావేశంలో వెల్లడించిన ఛైర్మన్ జస్టిస్ నరసింహారెడ్డి

## సిఎం రేవంత్‌తో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భేటీ



హైదరాబాద్: పట్టభద్ర ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్న సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. నల్గొండ - వరంగల్ - ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విజయం సాధించిన చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవలి ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్సీగా గెలుపొందారు. ఈ సందర్భంగా సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



2లో

## రామోజీ మరణం తీరని లోటు

కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ పరామర్శ

## రెరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి: సీఎం

రాష్ట్ర రియల్‌ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) అప్పిలేట్ ట్రైబ్యునల్ ఛైర్‌పర్సన్ జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి, సభ్యులు ప్రదీప్‌కుమార్‌రెడ్డి పల్లె, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిత్రా రామచంద్రన్‌లు మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. ఈ సందర్భంగా సీఎం వారితో మాట్లాడుతూ.. స్థిరాస్తి కొనుగోలుదారులు మోసపోకుండా రెరా చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని సూచించారు.





2లో

## రేవంత్ రెడ్డికి ఏలేటి మరో బహిరంగ లేఖ

- ఆరు నెలలైనా హామీలు అమలు చేయడం లేదు
- లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ను తిరస్కరించారు
- తక్షణమే హామీల అమలుపై స్పష్టమైన ప్రకటన చేయాలి

## హైదరాబాద్ బిర్యాని కి అంతర్జాతీయ గుర్తింపు

- హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతున్నాం..
- ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నాం...
- హెూటళ్ల యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి...
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..
- హెూటల్స్ అసోసియేషన్ల తో జరిగిన సమావేశంలో వెల్లడి.

**అందోలు, జూన్ 11,మనసాక్షి**

ఆహార కల్తీ చేసే వారిపై, నాణ్యత పాటించని వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం – కమిషనర్ ఫుడ్ సేఫ్టీ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ హెూటల్స్ అసోసియేషన్, నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్ అసోసియేషన్, బార్ అండ్ రెస్టారెంట్స్, ఇండియన్ డైలీ మిల్క్ ప్రొడక్ట్స్ అసోసియేషన్, తెలంగాణ ప్యాకేజెడ్ డ్రింకింగ్ వాటర్ అసోసియేషన్, తెలంగాణ రోలర్ ఫ్లోర్ మిలర్స్ , బేకరీ అండ్ ఐస్ క్రీమ్స్ అసోసియేషన్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుండి హైదరాబాద్ బిర్యాని కి అంతర్జాతీయంగా గుర్తింపు ఉందన్నారు.

హైదరాబాద్ ను మెడికల్ టూరిజం హబ్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా గా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను పెంచుతున్నామన్నారు. హెూటల్ ల యజమానులు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. ప్రతి 6నెలలకు ఒకసారి వర్క్ షాప్ ల నిర్వహణ తో పాటు అవగాహన సదస్సులను నిర్వహిస్తామన్నారు. హెూటల్స్ యజమానులు చేసిన పలు విజ్ఞప్తులపై మంత్రి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, డైరెక్టర్ ఫుడ్ సేఫ్టీ డాక్టర్. శివలీల, తెలంగాణ స్టేట్ హెూటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, ఇండియన్ రెస్టారెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సందీప్, ఇండియన్ డైరీ మిల్క్ ప్రొడక్ట్స్ అసోసియేషన్ మెంబర్ సుల్తాన్ మస్కతి, అసోసియేషన్ ప్రతినిధులు రామాంజనేయులు, రాజశేఖర్, మనిష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## నేడే చంద్రబాబు ప్రమాణ స్వీకారం



**అమరావతి,మనసాక్షి:** చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు మంగళవారం సాయంత్రానికి పూర్తయ్యాయి. కృష్ణాజిల్లా కేసరపల్లిలో సభాప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఏపీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాలుగోసారి బుధవారం మధ్యాహ్నం 11.27 గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల సీఎంలు, అగ్రనటులు చిరంజీవి, రజనీకాంత్ తదితరులు వస్తుండడంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. గన్నవరం మండలం కేసరపల్లిలో సభ కోసం 11.18 ఎకరాలను సిద్ధం చేశారు. 36 గ్యాలరీల్లో అందరికీ వేదిక కనిపించేలా ఎల్ఈడీ తెరలను ఏర్పాటుచేశారు. వీఐపీల కోసం ప్రత్యేకంగా నాలుగు గ్యాలరీలు సిద్ధం చేశారు.

- చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు మంగళవారం సాయంత్రానికి పూర్తయ్యాయి. కృష్ణా జిల్లా కేసరపల్లిలో సభాప్రాంగణం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.
- ముస్తాబైన వేదిక ప్రముఖుల రాక నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రత
- 60 మందికిపైగా ఐపీఎస్‌ల పర్యవేక్షణ దారులన్నీ కేసరపల్లికే..!
- ప్రమాణ స్వీకార కార్యక్రమ వేదిక

# ఏపీ ఈఏపీసెట్ ఫలితాల్లో.. టాప్- 10 ర్యాంకర్లు వీళ్లే..

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మా కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీసెట్ పరీక్ష ఫలితాలు వచ్చేశాయి. ఈ ఫలితాలను ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.రామమోహన్ రావు, జేఎన్టీయూ కాకినాడ వీసీ




ప్రొఫెసర్ జీవీఆర్ ప్రసాదరాజు తదితరులు విడుదల చేశారు. ఈ పరీక్షకు 3.62 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 3.39 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఇంజినీరింగ్ విభాగంలో 1,95,092 మంది విద్యార్థులు (75.51శాతం) అర్హత సాధించగా, అగ్రికల్చర్ విభాగంలో 70,352 మంది (87.11శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. పలువురు విద్యార్థులు అసాధారణ ప్రతిభతో టాప్- 10 ర్యాంకుల్లో నిలిచి సత్తా చాటారు. వీరిలో పలువురు తెలంగాణ విద్యార్థులు ఉండటం విశేషం.

# ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే

హైదరాబాద్: ఎట్టి పరిస్థితుల్లోనూ ఆగస్టు 15లోగా తెలంగాణలో రైతులకు రూ. 2 లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. దీనికి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రూ.2 లక్షల వరకు రుణాలున్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని సూచించారు. బ్యాంకర్ల నుంచి పూర్తిస్థాయిలో రైతుల రుణాల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలన్నారు. రుణమాఫీకి అవసరమైన వ్యయాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని నిర్దేశించారు. కటాఫ్ తేదీ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై సోమవారం వ్యవసాయ, సహకారశాఖల అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీకి



విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని అధికారులకు సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలు కూడా అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రుణమాఫీ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధుల సమీకరణ, కటాఫ్ తేదీ, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది రుణగ్రహీతల విషయంలో ఏం చేయాలి.. తదితర అంశాలపైనా ఈ సందర్భంగా సమాలోచనలు చేశారు. రైతు భరోసా, పంటల బీమా తదితర అంశాలపైనా చర్చించినట్లు తెలిసింది.

# రామోజీ మరణం తీరని లోటు

## కుటుంబ సభ్యులకు సిఎం రేవంత్ పరామర్శ

**హైదరాబాద్:** రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు కుటుంబ సభ్యులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరామర్శించారు. గుండె సంబంధిత సమస్యలతో హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన రామోజీరావు చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆరోజు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ పర్యటనలో ఉండటంతో రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించ లేకపోయారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రామోజీరావు అంత్యక్రియలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఫిల్మ్‌సిటీలోని ఆయన నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. రామోజీరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రామోజీరావుతో తనకున్న అనుబంధాన్ని 'ఈనాడు' ఎండీ కిరణ్, మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, రామోజీ ఫిల్మ్‌సిటీ ఎండీ విజయేశ్వరితో పంచుకున్నారు. రామోజీరావు వ్యక్తి కాదు వ్యవస్థ.. ఆయనకు ప్రత్యామ్నాయం లేదన్నారు. రామోజీ చూపిన మార్గంలో వారి కుటుంబ సభ్యులు, సంస్థలు ప్రజల తరపున నిలబడాలని ఆకాక్షించారు. ఆయన ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మధుసూదన్‌రెడ్డి తదితరులు సీఎం వెంట ఉన్నారు. అలాగే దివంగత రామోజీరావుకు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి నివాళు లర్పించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఆయన

నివాసానికి వచ్చిన ఇంద్రసేనారెడ్డి.. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగు ప్రజలు అభిమానించే రామోజీరావు.. అందరికీ ఆర్యప్రాయుడని తెలిపారు. ఆయన మరణం తెలుగు ప్రజలకు తీరని లోటని అన్నారు. రామోజీరావుతో తనకు ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

# రేవంత్ రెడ్డికి ఏలేటి మరో బహిరంగ లేఖ



మన సాక్షి, తెలంగాణ బ్యూరో

సిఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టి ఆరు నెలలైంది.... లోకసభ ఎన్నికల కోడ్ కూడా ముగిసింది ... ఇకనైనా సాకులు మాని, మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రధాన హామీలను ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని పిసిసి చీఫ్ గా రేంత్ రెడ్డి మాటిచ్చారని, ఇప్పుడు ఆ మాటను మరచిపోయారని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సిఎంగా బాధ్యతలు చేపట్టిన 99 రోజులకు పార్లమెంటు ఎన్నికల షెడ్యూలు వెలువడడంతో ఎలక్షన్ కోడ్ కారణంగా హామీల అమలు సాధ్యపడడం లేదని మీరు చెప్పుకుంటూ ఇన్నాల్లు తప్పించుకున్నారు. ఇపుడు ఎన్నికల కోడ్ ముగిసింది. మీరు అధికారంలోకి వచ్చి కూడా ఆరు నెలలైంది. కానీ మీరు ఇచ్చిన 420 హామీల్లో ప్రధాన అంశాలు మాత్రం ఎప్పటి నుంచి అమలు చేస్తారనే స్పష్టత ఇవ్వకపోవడమంటే మీకు ఓట్లు వేసి, అధికారాన్ని అప్పగించిన ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. రైతులకు రెండు లక్షల రూపాయల వరకున్న పంటరుణాలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2023 డిసెంబర్ 9వ తేదీనే ఏక కాలంలో మాఫీ చేస్తామన్న మాటను నిలబెట్టుకోకుండా మాట తప్పి అన్నదాతలను మోసం చేశారు. దాంతో లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతోందని గ్రహించి ఎలక్షన్ కోడ్ ను ఉల్లంఘిస్తూ రుణ మాఫీ హామీ అమలును ఆగస్టు 15కు వాయిదా వేసి రైతన్నల నమ్మకాన్ని కోల్పోయారు. ఫలితంగా లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ భంగపడింది. 64 మంది ఎమ్మెల్యేలున్న కాంగ్రెస్ 8 ఎంపీ సీట్లు గెలిస్తే ... ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్న బిజెపి కూడా 8 లోకసభ సీట్లను గెలుచుకుంది. అంటే ప్రజలు కాంగ్రెసును తిరస్కరించినట్లే కదా. లోకసభ ఎన్నికలు మీ ప్రభుత్వ వంద రోజుల పాలనకు రెఫరెండం అని మీరే ప్రకటించారు. అంటే ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మోసం చేస్తున్న మీ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించినట్టే కదా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని నిలదీశారు.

ప్రధానంగా రైతులతో పాటు వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, నిరుద్యోగుల వంటి పలు వర్గాలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు జాడే కనిపించడం లేదని మహేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్, హైదరాబాద్ యూత్ డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లలో ఇచ్చిన హామీల మాటేంటి. వ్యవసాయం - రైతు సంక్షేమం, నీటిపారుదల, యువత - ఉపాధి కల్పన, విద్యారంగం, వైద్యరంగం, గృహ నిర్మాణం, రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి, పారిశ్రామిక రంగం, మహిళా శిశు సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈబీసీ వర్గాల సంక్షేమం, కార్మిక వర్గ సంక్షేమాలపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనా ముఖ్యమంత్రి గారూ... ఈ వాగ్దానాలను ఎలా అమలు చేయాలనే అంశంపై సిఎంగా మీరు అధికారులతో కనీస కసరత్తు కూడా చేస్తున్నట్టు కనిపించడం లేదు. ఇది హామీల ఎగేవత ధోరణి కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో ఛాప్టర్ - 2, ఆరు గ్యారంటీల కార్డులో మొదటిది మహాలక్ష్మీ స్కీము ... మహిళలకు ప్రతి నెల రూ.2500. రెండో అంశంగా - రైతు భరోసా ప్రతి ఏటా అని హామీ ఇచ్చారు. రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. వీటిని ఎప్పటి నుంచి అమలు చేస్తారు. వరి క్వింటాలుకు రూ. 500 బోనస్ కేవలం సన్న వడ్లకే అంటూ మెలిక పెట్టి అన్నదాతలను మోసగిస్తున్నారు. ఈ వరికి బోనస్ హామీని బోగస్ చేసిన విధంగానే మిగిలిన వాగ్దానాలను కూడా ఏదో మెలికలు, షరతులు విధించి నీరు గార్చాలని చూస్తే మాత్రం బిజెపి సహించదని, ప్రజల తరఫున నిలబడి ఇచ్చిన హామీల అమలుకు పోరాడుతామని మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు.కాంగ్రెస్ అభయ హస్తం మేనిఫెస్టో ఛాప్టర్ - 2, ఆరు గ్యారంటీల కార్డులో ఐదో అంశంగా యువ వికాసం పేరుతో విద్యార్థులకు రూ. ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూలు, ఇక ఆరో అంశంగా చేయూత పథకం కింద పించన్లను నెలకు రూ.4000 కు పెంచుతామన్నారు కదా ... మరి ఏమైంది? పాపం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులంతా తమ పెన్షన్ల మొత్తాన్ని ఎప్పుడు పెంచుతారని నిరీక్షిస్తున్నారు. యువతకు ఇచ్చిన హామీల అమలుపై కూడా అధికారులు, మంత్రులతో సిఎం ఎందుకని కసరత్తు చేయడం లేదు? నిరుద్యోగ యువతకు 2024 ఫిబ్రవరి ఒకటో తేదీన గ్రూపు వన్ నియామకాలన్నారు. 2024 ఏప్రిల్ ఒకటిన గ్రూపు - 2 నియామకాలన్నారు. ఏమైంది? నిరుద్యోగ భృతి ప్రతి నెలా రూ.4000 ఇస్తామన్నారు. యువ మహిళా సాధికారత పేరుతో 18 ఏళ్లకు పైబడిన వారిలో చదువుకుంటున్న యువతులకు ఉచితంగా ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామన్నారు. మరి వీటి అమలుకు సంబంధించిన కసరత్తేది... అధికారులతో మీటింగులేవి సిఎం గారు. రుణ మాఫీ మాదిరే ఈ హామీలను కూడా ఎప్పటి నుంచి అమలు చేస్తారో ఎందుకు చెప్పడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. వాగ్దానాల అమలు కార్యాచరణపై కసరత్తు లేకపోవడంతో, కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను ఎగ్గొడుతుందనే అనుమానాలు ప్రజల్లో తలెత్తుతున్నాయి. ప్రజల అనుమానాలు నివృత్తి చేసేలా హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాల్సిన బాధ్యతల నుంచి ముఖ్యమంత్రి తప్పించుకోలేరని చెప్పారు. సీఎం

క్యాంప్ ఆఫీసులో ప్రతిరోజు ప్రజా దర్బారు అన్న హామీ అటకెక్కింది. ప్రజా దర్బార్ మొక్కుబడి తంతుగా సాగుతోంది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జరిగిన కాళేశ్వరం కుంభకోణంపై న్యాయవిచారణ జరుగుతోంది, సరే, మరి ధరణి పోర్టల్ ద్వారా అక్రమాలు జరిగాయా లేదా, జరిగితే అందుకు బాధ్యులపై చర్యలేవీ .... పౌర సేవల హక్కుల చట్టం తీసుకొస్తామన్నారు, కానీ దాని ఊసే లేదు. పథకాల అమలు కోసం వాలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు, కానీ అలాంటి కదలికే లేదు.మీరిచ్చిన 420 హామీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి వేళ్ల మీద లెక్కించదగిన కొన్నింటిపై మాత్రమే మీ సర్కారు దృష్టి సారించింది. ఇంకా లెక్కకు మిక్కిలి హామీల అమలుపై మీ ప్రభుత్వంలో కదలికే లేదు. ఇది ముమ్మాటికీ ప్రజలను దగా చేయడమే. హామీల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని బిజెపి తీవ్రంగా ఆక్షేపిస్తోందని తెలిపారు. ఈ అలసత్వాన్నివీడి తక్షణమే హామీల అమలుపై అధికారులతో కసరత్తు మొదలెట్టి, వాగ్దానాల అమలును వెంటనే ప్రారంభించాలని, లేదంటే ఏ యే హామీలను ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి కి రాసిన బహిరంగ లేఖను ఈ సందర్భంగా విడుదల చేశారు.

# హైదరాబాద్‌లో దంచికొట్టిన వాన

## పలు ప్రాంతాలు జలమయం


**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో జోరువాన పడింది.. చందానగర్, మియాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో వాన పడుతోంది. కుకట్‌పల్లి, కేపీహెచ్‌పీ, మియాపూర్, ఎల్‌బీ నగర్,ఉప్పల్, కాప్రా, మేడ్చల్‌లో కూడా కుండపోత వాన కురుస్తోంది. భారీ వర్షంతో నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇక పలు చోట్ల హైదరాబాద్ రోడ్లు చెరువులను తలపించాయి. వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం పడడంతో సికింద్రాబాద్, అల్వాల్, కంటోన్మెంట్, బేగంపేట్, పంజాగుట్ట, అమీర్ పేట్, కూకట్ పల్లి, మాదాపూర్, ఖైరతాబాద్, నాంపల్లి, బషీర్ బాగ్, అబిడ్స్ , నారాయణగూడ, కాంచన్ బాగ్, అలియబాద్, సంతోష్ నగర్, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఛత్రినాక, శాలిబండ, ఫలక్ నుమా, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, కొంపల్లితోపాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో భారీ వర్షానికి రోడ్లపై వరద నీళ్లు ప్రవహిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మల్లికార్జున్ నగర్ మల్లికార్జున నగర్, అశోక్ నగర్ ప్రాంతాలలో వర్షానికి కాలనీ రోడ్లు జలమయ మయ్యాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇంకా భారీ వర్షం కురిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో అని కాలనీ వాసులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ ప్రాంతంలో వర్షం కురిసి తగ్గడంతో ఒకేసారి రోడ్లపైకి వచ్చిన వాహనాలతో వరంగల్ టూ మేడిపల్లి, ఉప్పల్ రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# ఒడిశా కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ మాఝీ

భువనేశ్వర్: ఒడిశాలో తొలిసారి భాజపా ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా మోహన్ చరణ్ మాఝీని పేరును కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రకటించారు అలాగే, కనక్ వర్ధన్ సింగ్ డియో, ప్రవతి పరిదాలకు ఉప ముఖ్యమంత్రులుగా పదవులు దక్కాయి. భువనేశ్వర్‌లో జరిగిన భాజపాఎల్పీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ భేటీకి భాజపా అధిష్ఠానం తరపున పరిశీలకులుగా కేంద్రమంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, భూపేందర్ యాదవ్ హాజరయ్యారు.రాష్ట్రంలో కమలదళ సీనియర్ నేతల్లో ఒకరైన మాఝీ.. ఇప్పటివరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో కియోంజర్ స్థానం నుంచి ఆయన విజయం సాధించారు. రెండున్నర దశాబ్దాల తర్వాత రాష్ట్రంలో కొత్త ముఖ్యమంత్రిగా మోహన్ మాఝీ బాధ్యతలు చేపట్టనున్నారు. 1997-2000 వరకు సర్పంచ్‌గా పనిచేసిన ఆయన.. 2000లో తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. 2009, 2019తోపాటు తాజా అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించారు. బలమైన గిరిజన నేతల్లో ఒకరిగా ఎదిగారు. జూన్ 12న సీఎం ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సమాచారం. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరు కానున్నట్లు తెలుస్తోంది.

# సెలవులకు టాటా.. ఇక బడిబాట!

హైదరాబాద్: రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలు బుధవారం తెరచుకోనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 60 లక్షల మంది విద్యార్థులు 48 రోజుల అనంతరం బడిబాట పట్టనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన మరమ్మతు పనులను దాదాపు పూర్తిచేశారు. తరగతి గదులను అలంకరించి, ప్రవేశ ద్వారాలకు మామిడి తోరణాలు కట్టి పండగ వాతావరణంలో విద్యార్థులకు స్వాగతం పలికేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తొలిరోజే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వాటిని మంత్రులు, ఎమ్మెల్యేల ద్వారా అందించనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం




కొన్ని ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తారని తొలుత సమాచారం అందినప్పటికీ..అనివార్య కారణాల వల్ల వాయిదాపడిందని విద్యాశాఖ వర్గాల సమాచారం. ఈ నెల 6వ తేదీన ప్రారంభమైన 'బడిబాట' కార్యక్రమం 19వ తేదీ వరకు కొనసాగనున్న నేపథ్యంలో త్వరలోనే ముఖ్యమంత్రి ఆ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో ముచ్చటిస్తారని ఆ వర్గాలు తెలిపాయి.

స్వచ్ఛ కార్మికులను నియమిస్తేనే...

పాఠశాల విద్యాశాఖ పరిధిలోని బడుల్లో శౌచాలయాలను శుభ్రం చేయడానికి, ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచేందుకు స్వచ్ఛ కార్మికుల(శానిటరీ వర్కర్లు)ను నియమిస్తామని కొద్ది నెలల క్రితమే సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. దీనిపై ఇప్పటివరకు అధికారిక ఉత్తర్వులు వెలువడలేదు. మరోవైపు ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం ఒక ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. దానిపై కసరత్తు చేసిన అధికారులు కొత్తగా 203 చోట్ల బడులు అవసరమని విద్యాశాఖకు ప్రతిపాదించారు. వాటిని ప్రారంభించేందుకు ఇప్పటివరకు ఆదేశాలు రాలేదు. అయితే త్వరలోనే సీఎం హామీ అమలవుతుందని, సంబంధిత ఉత్తర్వులు వెలువడుతాయని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి.

# కేసీఆర్‌కు కమిషన్ నోటీసు

హైదరాబాద్:యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు ఒప్పందం అంశాల్లో తీసుకున్న నిర్ణయాలపై మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ నోటీసు జారీచేసింది. ఈ నెల 15లోగా రాతపూర్వకంగా సమాధానాలు పంపాలని నిర్దేశించింది. ఈ విషయాన్ని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి స్వయంగా వెల్లడించారు. సమాధానం ఇచ్చేందుకు జులై నెలాఖరుదాకా సమయం ఇవ్వాలని కేసీఆర్ కోరినట్లు తెలిపారు. కమిషన్ కార్యాలయంలో మంగళవారం జస్టిస్ నరసింహారెడ్డి మీడియాతో మాట్లాడారు. విచారణలో ఇప్పటివరకు గుర్తించిన అంశాలను వివరించారు. "యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం టెండరు పద్ధతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టడం సహా విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడినట్లు ప్రాథమికంగా గుర్తించాం. ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం ఇప్పటివరకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు 25 మంది అధికారులు, ప్రజాప్రతినిధులకు లేఖలు రాశాం. ఇంధన శాఖలో గత భారాస ప్రభుత్వంలో పనిచేసిన ముఖ్య కార్యదర్శులు సురేష్ చందా, అర్వింద్‌కుమార్, ఎస్.కె.జోషి, అజయ్ మిశ్రలతో పాటు ట్రాన్స్‌కో-జెన్‌కో మాజీ సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావును విచారించి వివిధ అంశాలపై వివరాలు సేకరించాం. ప్రొఫెసర్ కోదండరాం, విద్యుత్ ఉద్యోగి రఘు, ఈ రంగ నిపుణులు వేణుగోపాల్ కూడా కొంత సమాచారం అందించారు.

# దక్షిణ మొఖం గా సంకట విమోచన ఆంజనేయ స్వామివారు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 11 మనసాక్షి**



శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని ఉపాలయంలో వేంచేసియున్న సంకట విమోచన ఆంజనేయ స్వామివారికి మంగళవారం నాడు పంచామృతాభిషేకం అనంతరం వస్త్రాలంకరణ సింధూర పూజ, చామంతి, మల్లె, సంపంగి పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు, నాగవల్లి దళల మాలలతో అలంకరించుకొని వడమాల సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మేరకు ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. మంగళవారం స్వామివారికి సింధూర పూజ,వడమాల సేవ చేయడం వల్ల సర్వగ్రహ బాధలు తీరుతాయని అర్చకులు వెంకట రమణా చార్యులు అన్నారు. ఇక్కడ ఆనజనేయ స్వామి వారు దక్షిణ మొఖం గా ఉండటం విశేషం, భక్తుల కొంగు బంగారమై భాసిల్లె ఆనంద్ బాగ్ శ్రీ సంకట విమోచన ఆంజనేయ స్వామి వారిని దర్శిస్తే సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన కార్పొరేటర్ శ్రవణ్

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 11 మనసాక్షి**

సేవరేజ్ పైప్ లైన్ లీకేజీ వల్ల బోర్ నీరు కలుషితం అవుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు విష్ణుపురి కాలనీ లో వాటర్ వర్క్స్, జి.హెచ్. ఎం.సి అధికారులతో కలిసి మంగళవారం పర్యటించిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్. ఈ సందర్భంగా సేవరేజ్ పైప్ లైన్ లీకేజీ వల్ల బోర్ నీరు కలుషితం అవుతున్నాయని వచ్చిన ఫిర్యాదును పరిశీలించి తగిన చెర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించిన కార్పొరేటర్ శ్రవణ్. అనంతరం మల్కాజిగిరి లోని జిల్లా



పరిషత్ బాలికల పాఠశాల ను సందర్శించి ప్రధాన ఉపాధ్యారాలు సరస్వతి, సత్య లక్ష్మి తదితరులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. స్కూల్ లో పరిశుద్యానికి, సేవరేజ్ రేపైర్లకు సహాయం చెయ్యాలని స్థానిక కాలనీ వాసులను కోరగా వారు తప్పక చేస్తామని స్పందించరని శ్రవణ్ అన్నారు. ఈ కార్య క్రమం లో వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, అజయ్, జి. హెచ్. ఎం సి. అధికారులు రమేష్, నాగరాజు, కాలనీ వాసులు మూర్తి, రాంమోహన్ రావు, సంతోష్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయాలో హనుమాన్ చాలీస పారాయణం

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 11 మనసాక్షి**



సాయిబాబా ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆనంద్ బాగ్ ఆర్ యు బి సాయిబాబా దేవాలయములో మంగళవారం సందర్భంగా ఆలయ పూజారి సత్య పండిట్ ఆధ్వర్యంలో 108 సార్లు హనుమాన్ చాలీస పారాయణం ప్రత్యేకముగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ వారు మాట్లాడుతూ ఆలయము నందు ఈ నెల 23 మంగళవారం పూర్ణిమ సందర్భంగా శ్రీ సత్యనారాయణ వ్రతం నీవహిస్తున్నాము అలాగే అనంతరం అన్న ప్రసాద వితరణ ఉంటుంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో శ్రీ సత్యనారాయణ వ్రతం లో పాల్గొనవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం లో సాయిబాబా ట్రస్ట్ ఆనంద్ బాగ్ కమిటీ చైర్మన్ సుభాష్, ఉప ప్రధాన అధ్యక్షులు మనోహర్, కార్యదర్శి సమ్మా రావు, ట్రెజరీ రామకృష్ణ, ఆర్.ఎస్.మూర్తి మల్లికార్జున్, కమిటీ సభ్యులు నాగమురళి, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వడ దెబ్బ తాకి ఒకరి మృతి

**మందమర్రి రూరల్ 11 జూన్ మనస్సాక్షి.**



మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని తుర్కపల్లి గ్రామానికి చెందిన రేశవేని రాజ్ కుమార్ 30 ట్రాక్టర్ డ్రైవర్ మంగళవారం రోజున వడదెబ్బ తాకి మృతి చెందాడు. ఇతనికి భార్య మౌనిక 28 కూతురు నేత్ర శ్రీ. కొడుకు రియాన్స్ ఉన్నారు.

## కళ్యాణ లక్ష్మి దరఖాస్తుల పరిశీలన...! ఆర్ఐ లక్ష్మణ్,

**కంగ్టి, జూన్ 11, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని పలు గ్రామాల్లో కళ్యాణలక్ష్మీ దరఖాస్తులను పరిశీలించినట్లు ఆర్ఐ లక్ష్మణ్ మంగళవారం తెలిపారు. ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మ పథకం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న రాసోల్, తడ్కల్ ,కంగ్టి, చాప్ట, జిరిగి తండా గ్రామాల్లోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి విచారించినట్లు తెలిపారు. ఇందులో జూనియర్ అసిస్టెంట్ వినోద్ ఉన్నారు.

# జాయింట్ కలెక్టర్ ని కలసిన మియాపూర్ స్టాలిన్ నగర్ మహిళ లు

**శేరిలింగంపల్లి (జూన్11) మన సాక్షి.**





శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ లో గత కొన్ని రోజులుగా ఇళ్ల స్థలాలకోసం పోరాటం చేస్తున్న మహిళలు ఈరోజు రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలసి వినతిపత్రాన్ని అందజేశారు ఇసందర్భంగా సంగీత మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో గత ఇరవై ఏళ్లుగా అద్దె ఇళ్లలో ఉంటూ ఇళ్ల అద్దెలు కట్టలేని స్థితి లో ఉన్నామని పిల్లల చదువు సంసారంభాధ్యతలు అన్ని కలుపుకుంటే ఇప్పుడున్న పరిస్థితుల్లో బారాన్ని మోయలెని పరిస్థితిలో ఉన్నామని గత ప్రభుత్వం ఇళ్లు ఇస్తామని చెప్పి అసలైన పేదవారికి ఇవ్వకుండా మోసం చేశారని ప్రస్తుతం రేవంత్ అన్న ప్రభుత్వం అయినా మా పరిస్థితి ని చూసి మమ్మల్ని ఆదూకొవాలని కోరారు అయితే ఎక్కడైనా సరే ప్రభుత్వ స్థలాన్ని చూపించి తమకు ఇళ్ల స్థలాలు ఇప్పించాల్సిందగా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేశారు

# పోలీసు కార్పస్ ఫండ్ చెక్కు అందజేత

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్11,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా కొడిమ్యల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండెపోటుతో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు కుటుంబానికి జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో కార్పస్ ఫండ్ కింద మంజూరు కాబడిన రూ.50,000.ల చెక్కును ఆంజనేయులు భార్యకు అందజేశారు. ఆంజనేయులు కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు. వారితో జూనియర్ అసిస్టెంట్ సత్యం పాల్గొన్నారు

# గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో చంద్రబాబు భేటీ

**మద్దతు లేఖల సమర్పణ..ప్రమాణానికి అనుమతి**

**అంతకుముందే గవర్నర్‌ను కలసిన కూటమి నేతలు**

**ఎన్‌డిఎ నేతగా చంద్రబాబును ఎన్నుకున్న లేఖ అందచేత**



**విజయవాడ:** ఏపీ సీఎంగా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేయడానికి రంగం సిద్ధం అయ్యింది. దీనికి సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తయింది. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో భేటీ అయ్యారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని నారా చంద్రబాబు నాయుడును గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆహ్వానించారు. ఆ క్రమంలో తనకు మద్దతు ఇచ్చిన 163 మంది ఎమ్మెల్యేల జాబితాను ఈ సందర్భంగా గవర్నర్‌కు చంద్రబాబు అందజేశారు. భేటీ అనంతరం రాజ్‌భవన్ నుంచి ఉండవల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు. అంతకుముందు కూటమి నేతలు అచ్చన్నాయుడు, నాదెండ్ల మనోహన్, పురందేశ్వరిలు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలసి చంద్రబాబును నాయకుడిగా ఎన్నికున్నట్లు లేఖ అందించారు. ఆయనను సిఎంగా ఆహ్వానించాలని కోరారు. దీంతో చంద్రబాబు ప్రమాణానికి లైన్ క్లీయర్ అయ్యింది.

రాజ్‌భవన్‌లో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఎన్డీయే కూటమి నేతలు కలిశారు. టీడీపీ తరపున అచ్చెన్నాయుడు, బిజెపి నుంచి పురంధేశ్వరి, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు. సభా నాయకుడిగా చంద్రబాబును ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ చేసిన తీర్మానాన్ని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు అందజేశారు. 164 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉందని, రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు ఎన్డీయే కూటమి నేతలు లేఖ ఇచ్చారు. ఈ తీర్మానాన్ని పరిశీలించిన గవర్నర్.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని కూటమి నేతలను ఆహ్వానించారు.

గవర్నర్‌తో భేటీ అనంతరం కూటమి నేతలు మీడియాతో మాట్లాడారు. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వ ఏర్పాటు అంశాలను వివరించామని తెలిపారు. శాసనసభా పక్ష నేతగా చంద్రబాబును మూడు పార్టీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఆ వివరాలను గవర్నర్‌ను కలిసి అందజేశామని చెప్పారు. ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబును ఆహ్వానించాలని కోరామన్నారు. సాయంత్రం గవర్నర్ కార్యాలయం నుంచి రాజ్యాంగపరంగా పిలుపు వస్తుందన్నారు. బుధవారం నాడు చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని చెప్పారు. జనసేన పీఏసీ ఛైర్మ్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఈ విజయం ప్రజల విజయంగా భావిస్తున్నామన్నారు. గవర్నర్‌కు కూటమి తరఫున కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని కోరామన్నారు. ఇది రాజ్యాంగ పరమైన పక్రియ అని.. గవర్నర్ ప్రభుత్వ ఏర్పాటుకు చంద్రబాబును ఆహ్వానిస్తారని నాదెండ్ల చెప్పారు. ఆంధప్రదేశ్ అభివృద్ధి, సంక్షేమం, సుపారిపాలన కూటమితోనే సాధ్యం అని చెప్పారు. కృష్ణా జిల్లా కేసరపల్లిలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు ఏర్పాట్లన్నీ పూర్తవగా.. చిన్న చిన్న పనులను సైతం పూర్తి చేస్తున్నారు. బుధవారం ఉదయం 11.27 గంటలకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ సహా పలువురు కేంద్ర మంత్రులు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు, సినీ ప్రముఖులు, ఇతర ప్రముఖులు హాజరుకానున్నాయి. గన్నవరం ఎయిర్‌పోర్ట్ సమీపంలో చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయనున్నారు. ఆయన చేత గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించనున్నారు. అందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి బరిలో నిలిచి గెలిచింది. 175 అసెంబ్లీ స్థానాలకు గాను 164 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఏర్పాటు చేయాలంటూ టీడీపీ అధినేత చంద్రబాబును ఏపీ గవర్నర్ కోరారు. ఉదయం విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో కూటమి ఎమ్మెల్యేలంతా చంద్రబాబును పార్టీ నేతగా ఎన్నుకున్నారు. ఇక కూటమిలోని జనసేన. బీజేపీ ఎమ్మెల్యేలకు కీలక మంత్రి పదవులు దక్కే అవకాశాలున్నట్లు ఓ చర్చ సైతం సాగుతుంది. ప్రమాణ స్వీకారం నేపథ్యంలో బుధవారం విజయవాడలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. విజయవాడ నగరం నుంచి గన్నవరం వెళ్లే వాహనాలను పోలీసులు మళ్లించనున్నారు. విజయవాడ రామవరప్పాడు రింగ్ నుంచి గన్నవరం ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి వెళ్లే వాహనాలతో పాటు.. అంబులెన్స్, అత్యవసర ఆరోగ్య చికిత్స వాహనాలకు మాత్రమే అనుమతి ఉండనుంది. అలాగే గన్నవరం వెళ్ళే ఇతర వాహనాలు అన్నిటినీ నిలిపి వేయనున్నారు. కేవలం పాసులు ఉన్న వారికే అనుమతి ఇవ్వనున్నారు. ఇక విజయవాడలో సాధారణ వాహనలు కూడా మళ్లించనున్నారు. విజయవాడ నుంచి ఏలూరు, విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బెంజ్ సర్కిల్ నుంచి కంకిపాడు -పామర్రు-హనుమాన్ జంక్షన్-ఏలూరు వైపు మళ్లిస్తారు. అలాగే.. వియవాడ వెలుపల ట్రాన్స్ పోర్టు వాహనాలను మళ్లించనున్నారు.



# చేబర్తిలో బడిబాట




**గజ్వేల్,మర్కుక్,జూన్11,మనసాక్షి**

బడిబాట లో భాగంగా చేబర్తీ గ్రామపంచాయతీ వద్ద ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల యొక్క గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి మర్కుక్ మండల తహసీల్దార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ పేద బడుగు వర్గాల విద్యార్థుల విద్యా అభ్యున్నతి కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అనేక సౌకర్యాలను కలిగిస్తుంది,కాబట్టి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలోనె చదువుకోవాలని తల్లిదండ్రులను కోరారు. ఇందుకు గ్రామ పెద్దలు సహకరించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్ఎం శ్రీ శంకర్ రెడ్డి, మరియు ప్రైమరీ స్కూల్ హెచ్ఎం కే నర్సింహులు, గ్రామ మాజీ సర్పంచ్ అశోక్, ఉప సర్పంచ్ స్వామి,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు సౌందర్య,అఖిల,గ్రామ సీఏలు,గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు, పంచాయతీ సెక్రెటరీ సిద్దేశ్వర్, యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వర్షాలు ఈసారి సమృద్ధిగా కురవాలి

-11కోట్ల,11లక్షల,11వేల లిఖిత రామ నామాలతో సీతారాములకు అభిషేకం అధ్యక్షుడు రామకోటి రామరాజు

**గజ్వేల్,జూన్11,మనసాక్షి**

ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని,ప్రతి రైతు ఆనందంగా ఉండాలని కోరుతూ శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మంగళవారం నాడు 11కోట్ల,11లక్షల,11వేల లిఖిత అమృత శ్రీరామ నామాలతో సీతారాములకు ప్రత్యేకంగా అభిషేకించి పూజించారు సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసినట్లయితే పంటలు పండుతాయన్నారు. దీని ఆధారంగా వ్యవసాయం ముందుకు సాగుతుందన్నారు. దేశానికి రైతే వెన్నుముఖ ,అలాంటి రైతు సుఖంగా జీవించకుంటే పరిపాలన కూడా ఆస్థవ్యస్థంగా మారుతుందన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలి

**ప్రజా సమస్యలు పరిష్కరించాలి**

**రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11, మనసాక్షి,**

భద్రాద్రి కొత్తగూడెంప్రజలంటేనే ప్రభుత్వ మని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరవేసే విధంగా ప్రజాప్రతినిధులతో పాటు ప్రభుత్వ



అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని ప్రజలు ఎవరు ఇబ్బంది పడకుండా చూడవలసిన అవసరం బాధ్యత మన పైన ఉందని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ మరియు గృహ నిర్మాణ శాఖల జిల్లా స్థాయి సమీక్ష సమావేశం మరియు పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రజా పాలన సక్రమంగా పరిపాలించడానికి ఈ ప్రభుత్వం మీద నమ్మకంతో మమ్మల్ని ఎన్నుకోవడం



జరిగిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని జిల్లా అధికారులు నియోజకవర్గంలోని శాసన సభ్యులను సంప్రదించి నియోజకవర్గంలోని సమస్యలను తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమస్యలు పరిష్కరించాలని, ముఖ్యంగా ఇందిరమ్మ ఇల్లు, త్రాగునీరు, విద్యా, వైద్యం, గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు, కల్వర్టులు మీద ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అలాగే అర్హులైన వృద్ధులకు, వికలాంగులకు, వితంతు మహిళలకు, ఒంటరి మహిళలకు, ఆసరా పింఛన్లు అందేలా చూడాలని, అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గ్రామపంచాయతీలలో మౌలిక వసతుల కల్పన, రోడ్లు, డ్రైనేజీలు, అంగన్వాడి స్కూల్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఏమైనా రిపేర్లు ఉంటే సాధ్యమైనంత తొందరగా పనులు పూర్తయ్యే విధంగా చూడాలని అన్నారు. ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడానికి విధులు నిర్వహిస్తున్నారని, తప్పనిసరిగా ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు,

ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ ,పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ,కొత్తగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ,ఇల్లందు నియోజకవర్గం శాసనసభ్యులు కోరం కనకయ్య , భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,అశ్వరావుపేట నియోజకవర్గం శాసనసభ్యులు జారే ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీం అప్రమత్తంగా ఉండాలి..

**వాటర్ లాగింగ్ పాయింట్లపై స్పెషల్ ఫోకస్..**

**మూడు ఎమర్జెన్సీ బృందాల ఏర్పాటు..**

**పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**

**మేడిపల్లి, జూన్. 11 (మన సాక్షి)**

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మాన్సూన్ టీమ్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు.వరదలు వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కమీషనర్ త్రిళేశ్వర్ రావు, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా అన్నిరకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వరదలతో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునేందుకు 3 షిఫ్ట్ ల్లో పనిచేయుటకు 3మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటు చేశారు.గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు, నీరు నిల్వ ప్రాంతాలను గుర్తించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా అవసరమైన చోట సూచిక బోర్డులు, ఓపెన్ నాలాల వద్ద ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజి, కాలువలలో పూడికలు తొలగించి



నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. అధికారులు అందరు సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్వో శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జ్యోతి, ఏఈ బిక్షపతి, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి అభినందనలు

**మిర్యాలగూడ టౌన్, జూన్ 11, మన సాక్షి:**



పదో తరగతి పరీక్షలో ఉన్నత ప్రతిభ కనబరిచి, పది జి.పి.ఏ సాధించిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మిర్యాలగూడ విద్యార్థిని ఇరాపురి అక్షరను వందేమాతరం ఫౌండేషన్ వారు సోమవారం హైదరాబాదులోని రవీంద్రభారతిలో సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి విచ్చేసి,అక్షరను తీర్చిదిద్దిన సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయుల కృషిని కొనియాడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. విజయ్ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి భిక్షపతి, మండల విద్యాధికారి బాలాజీ నాయక్ తదితరులు విద్యార్థినిని పాఠశాల బృందాన్ని ప్రశంసించారు.

## ప్రత్తి అధిక సాంద్రత పద్ధతిలో యాంత్రికరణ తప్పనిసరి

**గజ్వేల్,మర్కుక్,జూన్11,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఇప్పలగూడెం గ్రామంలో అధిక సాంద్రత ప్రతి సాగుపై మండల వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు.ప్రస్తుతం పెరుగుతున్న కూలీల సమస్య దృశ్య ప్రతి పంటను విత్తనం రైతులకు చాలా భారంగా మారింది,కావున రైతులు పత్తి విత్తనాన్ని న్యూమాటిక్ ప్లాంటర్ సహాయంతో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి విత్తుకోవాలని ఏరువాక శాస్త్రవేత్తలు విజయ్ మరియు డాక్టర్ పల్లవి రైతులకు సూచించారు.ఈ పద్ధతిలో వేసుకోవడం వల్ల తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం విత్తుకోవచ్చని మొలక శాతం కూడా పెరుగుతుందని,మరియు విత్తేటప్పుడు ఎరువులు కూడా వేసుకోవచ్చని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ

ఈ పద్ధతిలోని వంగడాలు పంట కాలం తక్కువగా ఉండటం వల్ల కాయలు మరియు పూత తొందరగా 20 నుండి 30 వరకు వస్తున్నాయి.మొక్కలు ఏపుగా పెరగకుండా మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఎకరాకు 25నుండి 30కేజీ ల యూరియా 15కిలోల పోటాష్ ఎరువులను వేసుకోవాలని సూచించారు.సాధారణంగా హైబ్రిడ్ వంగడాలను రైతులు ఎకరానికి 4938 మొక్కల నుండి 7407 మొక్కల సంఖ్య ఉండటం వలన మొక్కలు బాగా పెరగడం పెరగడం,పంటకాలం పెరగడం,తద్వారా గులాబి రంగు పురుగు ఉధృతి ఎక్కువ కావడం వలన ఆశించిన మేరకు రావడం లేదు.ఈ కార్యక్రమంలో రాశి కంపెనీ ప్రతినిధులు మనోజ్వ్యవసాయ విస్తరణ అధికారి విష్ణు వర్ధన్,రైతు నాగి రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు అందజేయాలి

**అడిషనల్ డి ఆర్ డి ఓ సూర్యరావు....**

**రంగారెడ్డి జిల్లా, మాడ్గుల, జూన్ 11: మన సాక్షి:**



ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని విద్యార్థులకు జూన్ 12న దుస్తులు అందజేయాలని రంగారెడ్డి జిల్లా అదనపు డి ఆర్ డి ఓ సూర్యారావు టైలర్లకు సూచించారు. మాడ్గుల మండలంలోని మాడ్గుల, ఆర్కపల్లి, తదితర గ్రామాల్లో విద్యార్థుల దుస్తులు కుట్టుతున్న టైలర్ షాపులను మంగళవారం ఆయన సందర్శించి కుట్టిన దుస్తులను పరిశీలించచారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు బుధవారం విద్యార్థిని విద్యార్థుల కోసం కొట్టిన దుస్తులను ఏపీ ఎం నరసింహకుసూచించారు. దుస్తులు కుట్టే వారికి పలు సలహాలు సూచనలు చేశారు. పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో యూనిఫామ్ లను పంపిణీ చేయాలని సిబ్బందిని ఆదేశించారు.అదేశాలు ఈ కార్యక్రమంలో ఏపియం నర్సింహ , సీసీ పోచయ్య వివోఏ లు , మాస్టర్ ట్రైనర్ జయ లక్ష్మి ,టైలర్స్ పాల్గొన్నారు.

## వసతి గృహాల నిర్వహణపై వర్క్ షాప్.

**నారాయణపేట టౌన్, జూన్ 11 మనసాక్షి :-**



బీసీ వసతి గృహాలు పునః ప్రారంభమవుతున్న సందర్భంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని బిసి కళాశాల వసతి గృహము నందు వసతి గృహ సంక్షేమ అధికారులకు, నాలుగవ తరగతి సిబ్బందికి వసతి గృహ నిర్వహణ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా బిసి సంక్షేమ అభివృద్ధి అధికారి కృష్ణమాచారి పాల్గొని మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత,పరిసరాల పరిశుభ్రత, వసతి గృహ విద్యార్థులకు రుచికరమైన వంటకాలను తయారు చేసే విధానాల పై తగు సూచనలు ఇచ్చారు. నాలుగవ తరగతి సిబ్బంది విద్యార్థులకు ప్రతి రోజు 24 గంటలు అందుబాటులో ఉంది విద్యార్థుల ఆరోగ్య విషయములో బాగోగులు చూసుకుంటూ వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రమైన ఆహారము అందించాలనిఆదేశించారు. ఇట్టి కార్యక్రమములో వసతి గృహ నాలుగవ తరగతి సిబ్బంది మరియు వార్డెన్లు మసూద్, మాసూం, మైజొద్దిన్,మంజుల,రేణుక,ముస్తఫా , శివ లు పాల్గొన్నారు.

## మేళాతాళలతో గంగమ్మ ఊరేగింపు

**రామసముద్రం,జూన్ 11,మన సాక్షి:**



రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ ఊలపాడు గ్రామంలోని హరిజనవాడలో వెలిసిన గంగమ్మ ను మేళతాలలు, కోలాతాలు నడుమ గొప్ప ఊరేగింపు. అమ్మవారికి పలురకాల పుష్పలతో అమ్మవారిని అలంకరణ చేసి ఉదయం అభిషేకాలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టు పక్కల నుండి గ్రామస్థులు భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు ఆలయపూజారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.గ్రామంలో పండుగ వాతావరణం బంధువులతో కిట కిట లాడిన గ్రామం.

## గుండెపోటుతో మాజీ జెడ్పీటిసి మృతి

**కొడంగల్ , జూన్ 11, మన సాక్షి.**



కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం సీనియర్ నాయకుడు మాజీ , జెడ్పిటిసి మాజీ, కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాయి రెడ్డి మోహన్ రెడ్డి సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. తన కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం భాయి రెడ్డి మోహన్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి అరకు యాత్రకు వెళ్లిన రాత్రి గుండె పోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. బాయి రెడ్డి మోహన్ రెడ్డి భౌతిక కాయాన్ని స్వగ్రామం అయినటువంటి దౌల్తాబాద్ కు కుటుంబ సభ్యులు తీసుకువస్తున్నారు. బుధవారం నాడు తన సొంత వ్యవసాయ పొలంలో అంత్రక్రియలు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు.

## పిడుగుపాటుకు 12 గొర్రెల మృతి..!

**- రూపాయలు లక్ష 50 వేలు నష్టం అక్బర్ పేట-భూం పల్లి ఘటన**

**దుబ్బాక. జూన్ 11. మనసాక్షి**



పిడుగుపాటుకు గురైన 12 గొర్రెలు చనిపోయి న సంఘటన సిద్దిపేట జిల్లా లో మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం. అక్బర్ పేట భూంపల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామంలో కోనాపురం పెంటయ్యకు చెందిన గొర్రెల మందపై ఉరుములు మెరుపులతో కురిసిన వర్షంలో మందపై పిడుగుపాటుకు గురై దాదాపు 12 గొర్రె మేకలు చనిపోయాయి. ఈ ఘటన తో తాము జీవనోపాధి కోల్పోయామని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకో నీ సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. కులవృత్తి నమ్ముకొని జీవన ఉపాధిగా తమ కుటుంబం గొర్రెలపై భారం వేసుకొని ఒకేసారి అకాల వర్షం పిడుగులతో కూడిన వర్షానికి 12 గొర్రెల మృతి చెందడం వలన లక్ష 50 వేల రూపాయలు నష్టపోయామని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గొర్రెల కాపరి కోరారు.

## సీతక్కను కలిసిన ఎమ్మెల్యే చిట్టెం

**నారాయణపేట టౌన్, జూన్ 11 మనసాక్షి :-**



మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కను నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి కలిసి పేట నియోజకవర్గం లోని మారుమూల గ్రామాల కు రోడ్డు లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని కోరారు. మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి త్వరలో రోడ్లు సాంక్షన్ చేసి నిధులు విడుదల చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## ముజాహిద్పూర్ స్కూల్ ఆకస్మిక తనిఖీ

**కుల్కచర్ల, జూన్ 11,మన సాక్షి:**



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా బుధవారం పాఠశాల ప్రారంభిస్తున్న సందర్భంగా స్థానిక ఎంపీడీవో రామకృష్ణ మంగళవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్పూర్ గ్రామంలో పలు పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మౌలిక వసతులు తరగతి గదులను శుభ్రం చేయాలని, గదుల లోని కరెంట్, విద్యార్థులకు దుస్తులు, త్రాగు నీరు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పంపిణీ చేయాలని సూచించారు. బడి ఈడు పిల్లల్ని పాఠశాలకు వెళ్లే విధంగా గ్రామం నుండి ప్రతి యువకులు ఉపాధ్యాయులు ప్రేరణ కలిగించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, వెంకటయ్య, కారోబార్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ని సన్మానించిన అధ్యాపకులు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి,జూన్11,(మన సాక్షి)**




జగిత్యాల జిల్లా కలెక్టర్, లోక్ సభ ఎన్నికల అధికారి ఎన్నికల అధికారి యాస్మిన్ పాషాని తెలంగాణ కళాశాల కమిషనరేట్ హైదరాబాద్ వారి తరపున ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్లు, అధ్యాపకులు సన్మానించారు. లోక్ సభ ఎన్నికలను దిగ్విజయంగా నిర్వహించినందుకు, కొలువాయిలో వంద శాతం ఓటింగ్ నమోదు చేసినందుకు అభినందనలతో కలెక్టర్ కి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపల్స్, సెక్టార్ ఆఫీసర్స్, ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# ములుగు ఫారెస్ట్ రీసెర్చ్ కళాశాలలో స్నాతకోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ సిపి.రాధాకృష్ణన్

గజ్వేల్,జూన్11,మనసాక్షి

15 సంవత్సరాల క్రితం మన దేశం లో వనరులు చాలా పరిమితంగా ఉండేవని , ఇప్పుడు మనం ప్రపంచం లోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నామనీ,ఇది మన విద్యావ్యవస్థ ద్వారా మాత్రమే సాధ్యమైందనీ తెలంగాణ,ఝార?ండ్, పుదుచ్చేరి రాష్ట్రాల గవర్నర్ సీపీ.రాధాకృష్ణన్ అన్నారు.సిద్దిపేట జిల్లా ములుగు ఫారెస్ట్ రీసెర్చ్ కళాశాలలో మంగళవారం జరిగిన ఉద్యానవన మూడవ స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నర్ సిపి.రాధాకృష్ణన్,తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్. చాన్సలర్.గీతాలక్ష్మి లు పాల్గొని 285 మంది విద్యార్థిని,విద్యార్థులకు పట్ట సర్టిఫికెట్ లు అందించారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ 15 యేండ్ల లో దేశంలో విద్య వ్యవస్థ చాలా మెరుగు పడిందనీ,ఇండియన్ ఎకానామీ మొదటి స్థానంలో రావడానికి యువత కృషి ఎంతో అవసరమని నరేంద్ర మోడీ అంటారని గుర్తు చేశారు.విద్యార్థులు చిన్న చిన్న విజయాలు సాధించి ఆనందించాలనీ,ఇండియన్ జిడిపి పెరుగుదల లో 47 శాతం అగ్రికల్చర్ ఐసిఐఆర్ లు దోహదపడుతున్నాయనీ అన్నారు.ఇప్పుడు మనమందరం నాలెడ్జ్ ఓరియెంటెడ్ ఐనంఅని చిన్న చిన్న సక్సెస్ లను ఎంజాయ్ చేస్తేనే జీవితంలో పెద్ద పెద్ద విజయాలను సాధించగలమని అన్నారు.నేను అబ్రహం లింకన్,నరేంద్ర మోడీ ఇద్దరినీ ఇన్స్పిరేషన్ గా తీసుకుంటా అని,అబ్రహం లింకన్,నరేంద్ర మోడీ ఇద్దరు దేశ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేసే వ్యక్తులనీ అన్నారు.చిన్న స్థాయి నుండి నరేంద్ర మోడీ ప్రపంచం లోనే విలువైన నాయకుడిగా ఎదిగారనీ,దేశ వ్యవసాయ విధానాన్ని మెరుగుపరచడానికి మోడీ ప్రభుత్వం కృషి చేస్తుందనీ అన్నారు.






# నూతన చట్టాలపై పోలీసుకు శిక్షణ

## - హాజరైన 90 మంది పోలీసులు.

సూర్యాపేట,జూన్ 11,మనసాక్షి:

భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినీయం, భారతీయ న్యాయ సంహిత నూతన చట్టాలు 2023 పై ప్రతిఒక్కరికి పోలీసు కు శిక్షణ ఇవ్వడం లో భాగంగా జిల్లా మంగళవారం రెండవ రోజు శిక్షణ శిభిరం నిర్వహించడం జరిగింది. సీనియర్ అడ్వకేట్, డిటెక్టివ్ ట్రైనింగ్ సెంటర్ అధ్యాపకులు డా.సాంబ మూర్తి చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలపై పూర్తి అవగాహన, నైపుణ్యం ఉంటేనే వాటి అమలు సాధ్యం మని, కోర్టుల్లో కూడా కేసులను గెలవచ్చు అని, నేరస్తులకు శిక్షలు అమలు చేయడం సాధ్యం అవుతుందని ఎస్పి రాహుల్ హెగ్డే అన్నారు. సిబ్బంది అందరూ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్ రావు పాలుగోన్నారు.





# ఆత్మకూర్(ఎస్)కు ఆర్టీసీ బస్సు నడిపించాలనీ వినతి

సూర్యాపేట,జూన్ 11,మనసాక్షి:




ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు నడిపించాలని తెలంగాణ ఆడపిల్లల సమానత్వ సమైఖ్య బాలికల సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎం. శ్రీజ కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆర్టీసీ డీపోమేనేజర్ సురేందర్‌కు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. మండల కేంద్రంలో కళాశాలలు లేకపోవడంతో సూర్యాపేటకు రావాల్సిన విద్యార్థులు చాలా మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో అడపిల్లలు చదువుకు దూరమయ్యే అవకాశం ఉన్నందున బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కుసుమశ్రీ, మనీష, భవాని, మాధవి, అభిశ్రీ, శ్రావణి, మహేశ్వరి, అఖిల, సమీన, లావణ్య, లలిత, సైదులు, జయ లలిత తదితరులు పాల్గొన్నారు.

# దైవచింతనతో మానసిక ప్రశాంతత

## - ఎమ్మెల్యే బాలు నాయక్

చింతపల్లి,జూన్ 11,మన సాక్షి:



దైవచింతన తో మానసిక ప్రశాంతత నెలకొంటుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం చింతపల్లి మండల పరిధిలోని గుడి తండాలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి తృతీయ వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా చేరుకుని గుడిలో. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హిందూ ధర్మ పరిరక్షణ ను కాపాడుతూ దైవ సన్నిధిలో ప్రతి ఏటా జరుపుకునే ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు పలు ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి ముందుకు వెళు తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీని కూడా రుణమాఫీ చేసేందుకు కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులు సుభిక్షంగా ఉండేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు లక్షల వరకు ఆగస్టు నెలలో రుణమాఫీ చేసేందుకు సిద్ధం చేస్తున్నారన్న. దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు తాను ఎల్లవేళలా మేము ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎరుకల వెంకటయ్య గౌడ్, ఎంపిటిసి చందు నాయక్, భాస్కర్ రెడ్డి,పంతు నాయక్, కిన్నెర హరికృష్ణ ఆలయ పూజారి మాజీ ఉపసర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## - వికలాంగుల హక్కుల జాతీయ వేదిక



సూర్యాపేట,జూన్ 11,మన సాక్షి:

వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్ పి అర్ డి) రాష్ట్ర సదస్సు ఆగస్టులో నిర్వహించనున్న నేపథ్యంలో జిల్లా సదస్సును ఈ నెల 27న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత వ్యవసాయ మార్కెట్లో నిర్వహించనున్నట్లు ఎన్పిఆర్డి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య తెలిపారు. జిల్లా సదస్సు నిర్వహణకై మంగళవారం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం వికలాంగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. వికలాంగుల్లో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని బ్యాక్లాగ్ పోస్టుల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా వికలాంగుల పెన్షన్ను 4వేల నుంచి 6వేలకు పెంచుతామని నేటి వరకు అమలు చేయలేదని, కాళ్ళు చేతులు లేని వారికి త్రీ వీలర్స్ వాహనాలు ఇస్తామని ఇవ్వలేదని వెంటనే ఆ హామీలు అమలు చేయాలన్నారు. అలాగే సదరం అర్హత కలిగిన నిరుపేద వికలాంగులకు ఇవ్వకుండ్యారూ 1000 నుంచి 1500లు తీసుకొని అనర్హులకు ఇస్తుండడంతో నిరుపేద వికలాంగులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా సదస్సుల్లో వికలాంగుల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్పిఆర్డి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.రామారావు, మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఎస్.కె. ఆర్షియా, జిల్లా కార్యవర్గ సభ్యులు అరుణ, నర్సిరెడ్డి, దేవయ్య, వెంకట్, రామ్కుమార్, వెంకటేశ్వర్లు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు

గజ్వేల్,మర్కుక్,జూన్11,మనసాక్షి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కొరకు రైతు వేదికల నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ఏర్పాటు చేసి రైతు నేస్తం అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం రైతులకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అభివృద్ధి కోసం వివిధ అంశాలపై సంబంధిత శాస్త్రవేత్తల ద్వారా అవగాహన నిర్వహించారు.అందులో భాగంగా మర్కుక్ రైతు వేదిక నందు కార్యక్రమం నిర్వహించడం మండల వ్యవసాయ అధికారుల, మండల రైతుల సమక్షంలో నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ పత్తిని అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేసుకోవాలని సూచించారు.ఇందులో మొక్కల సంఖ్య పెరిగి దిగుబడులు పెరుగుతాయి అని రైతులకు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ పద్ధతిని రైతులు అందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి మంగళవారం రైతు వేదికలలో నిర్వహించబడుతుందని రైతులకు తెలియజేశారు.రైతుల శ్రేయస్సు కోసం వ్యవసాయ శాఖ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీడియోకాన్ఫరెన్స్ విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ పద్ధతి విధానంలో రైతులు నేరుగా వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలతో వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని రైతులతో అన్నారు.ఇలాంటి అవకాశాలను సద్వినియోగపరచుకోవాలని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా గోపి ఐఏఎస్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మాట్లాడుతూ రాబోవు సీజన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో రైతులకు సంబంధించిన వివిధ సమస్యలను వివిధ పంటల సాగులో మెలుకులకు సంబంధించిన వివిధ అంశాల గురించి ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు చర్చించబడుతుందని అన్నారు.కావున రైతులు ఎక్కువ సంఖ్యలో పాల్గొనాలని,రైతాంగానికి ఉపయోగపడే విధంగా వివిధ విభాగాలకు చెందిన శాస్త్రవేత్తల ప్రముఖుల ద్వారా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తామని రైతులు ఎక్కువ సంఖ్యల్లో ఆయా క్లస్టర్ పరిధిలో గల వీడియో కాన్ఫరెన్స్ రైతు వేదికల నందు అధిక సంఖ్యలో పాల్గొనాలని రైతులను కోరారు.పద్మ శ్రీ అవార్డు గ్రహీత చింతల వెంకట్ రెడ్డి సేంద్రియ వ్యవసాయం పై తన అనుభవాలను రైతులతో పంచుకున్నారు. మర్కుక్ రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ అవగాహన సదస్సు నందు ములుగు వ్యవసాయ సంచలకులు అనిల్ కుమార్,మండల వ్యవసాయ అధికారి టి. నాగేందర్ రెడ్డి,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రజినీ కాంత్,విష్ణు వర్ధన్,భాను శ్రీ, రైతులు సుధాకర్ రెడ్డి,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సామేలుపై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

## - కాంగ్రెస్ నాయకులు వేముల గోపీనాథ్

శాలిగౌరారం,జూన్ 11,మన సాక్షి:

తుంగతుర్తి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు రోజురోజుకు పెరుగుతున్న ప్రజా ఆదరణ చూసి ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉండి కోవర్టు గా బిఆర్ఎస్ పార్టీకి పనిచేస్తున్న వ్యక్తులు ఎమ్మెల్యేపై అసత్యమైన ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల గోపీనాథ్ అన్నారు.ఆయన మాట్లాడుతూ శాలిగౌరారం మండల పరిధిలోని వంగమర్తి,ఇటుకుల పాడు మూసి వాగు నుండి ప్రభుత్వం అనుమతితోనే యాదాద్రి ధర్మల్ ప్లాంట్, ఖమ్మం మున్నేరు వాగ్ సేఫ్టీ వాల్ నిర్మాణానికి కావలసిన ఇసుకను తుంగతుర్తి నియోజకవర్గం నుంచి ఇసుక తరలి వెళ్తున్నట్లు స్వయంగా జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన కు మీడియా ఎంముఖంగా ఎమ్మెల్యే సామేలు ఫోన్లో మాట్లాడగా వివరణ ఇచ్చారని అన్నారు.కొంతమంది స్వయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యే పై దుష్ప్రచారానికి పూనుకున్న వ్యక్తుల పట్ల ప్రజలు అన్ని కోణంలో గమనిస్తున్నారన్నారు. దళిత ఎమ్మెల్యేను చూసి ఓర్వలేక కుట్ర చేస్తున్నారని తుంగతుర్తి నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు ఉద్యమకారులు ఎమ్మెల్యే మందుల సామేలు వెంటనే ఉన్నారని, అందుకు నిదర్శనం నాడు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గం నుంచి 70 వేలకు పైగా కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ తీసుకువచ్చిన ఘనత ఎమ్మెల్యే మందుల సామేలు కు దక్కుతుందన్నారు.

# బీడీ ఏజెంట్ పై చర్యలుతీసుకోవాలి.

జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్11,(మన సాక్షి)



జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం దేశాయిపేట జెపి టొబాకో కంపెనీ బీడీ బ్రాంచ్ 44 మంది కార్మికులు తమ బీడీ కమిషన్ ఏజెంట్ ఎం సత్యం పిఎఫ్ నెంబర్ ఇవ్వడానికి తమ వద్ద నుండి 4500 తీసుకున్నాడని కార్మికులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ప్రతినెల అదనంగా 1500 బీడీలు ప్రతి ఒక కార్మికురాలు నుండి తీసుకుంటున్నాడని, బీడీలు చేయకుంటే 800 రూపాయలు తీసుకుంటున్నాడని మేడిపల్లి జెపి టొబాకో కంపెనీ బీడీ సెంటర్ యజమానికి నిరసన తెలిపి ఫిర్యాదు చేశారు. గత వారం రోజుల నుండి బీడీ కార్మికులు బీడీలు చేయడం లేదని రాజీనామా చేయవలసిందిగా ఒత్తిడి చేస్తున్నాడని అంతేకాకుండా బీడీ తీసుకుంటున్న సమయంలో బీడీ కార్మికులపై అసభ్య పదజాలంతో దూషిస్తూ మానసిక హింస గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తూ మేనేజర్ కి వినతి పత్రం ద్వారా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన జేపీ బీడీ సెంటర్ మేనేజర్ దీనిపై తగు చర్యలు తీసుకుంటానని బీడీ కార్మికులకు హామీ ఇచ్చినట్లు కార్మిక సంఘం నాయకులు విలేకరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్నె సురేష్ బీడీ కార్మిక సంఘం నాయకులు శ్రీగాద దేవదాసు, మేడిపల్లి మండల అధ్యక్షులు మణుగూరు హనుమంతు, ఎద్దండి భూమయ్య,వెన్న మహేష్,పిట్టల నారాయణ,ఎదులపురం గంగరాజం, అన్వేశ్ , బీడీ కార్మికులు బాలసాని లావణ్య , లాస్య,లావణ్య, రజిత, జ్యోతి, మౌనిక, అనసూర్య,రాజమణి, లావణ్య,లక్ష్మి, రాజదంగు,లావణ్య,రమ్య, సంయుక్త, శ్రీలత, శ్రీలత, జల, హేమశ్రీ, మంజుల,సమ్రిన్ బేగం, మాధురి, అంజలి, సుమలత, సునీత,గంగోత్రి, విమలత, లావణ్య, రాజగంగు, రజిత, లహరి,విమల జేపీ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

## వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర

**రామసముద్రం,జూన్ 11,మన సాక్షి:**



రామసముద్రం మండలంలోని కాప్పల్లె పంచాయతీ బైరాజుపల్లె గ్రామం లో వైభవంగా తిరుపతి గంగమ్మ జాతర వైభవంగా జరిగింది.మంగళవారం బుధవారం గ్రామ దేవతలకు మహిళలు ఉపవాసలతో దీపాలు, బోణాలుపెట్టి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో గ్రామదేవతను ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. బైరాజుపల్లె గ్రామంలో స్థానికులు, భక్తులతో కిటకిటలాడింది. ప్రతి ఇంటిముందు రంగు రంగుల ముగ్గులు. పచ్చని తోరణాలు అలంకరణలో దర్శనమిచ్చాయి. అమ్మవారిని పలు రకాల పుష్పలతో అలంకరణలు చేసి అమ్మ వారికి ప్రీతిమైన వేపాకు తో బోనాలు, దీపాలు మోసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.గ్రామంలో బంధువులతో చుట్టుపక్కల గ్రామాలనుండి వచ్చిన ప్రజలు భక్తులతో గ్రామంలో సందడి. ఈకార్యక్రమంలో గ్రామ రాజు క్షత్రియ పెద్దలు, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

## వేల్పుచర్ల,అడీవేంలలో బడిబాట

**అర్వపల్లి,జూన్ 11,మన సాక్షి:**




ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలో చదువుకున్న విద్యార్థుల కన్నా మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని అర్వపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లింగాల రవికుమార్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని వేల్పుచర్ల అడివేంల లో జరిగిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలోని అర్వపల్లి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రభుత్వం పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, అలాగే మధ్యాహ్న భోజనం, పిల్లలకు ఏకరూప దుస్తులు ఉచితంగా పంపిణీ చేస్తారని అన్నారు, నాణ్యమైన విద్యతోపాటు పిల్లల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వ డాక్టర్లచే పరీక్షిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల రవికుమార్, అంగన్వాడి టీచర్లు, ఖమ్మం పాటీ ధనలక్ష్మి, శతకోటి కలమ్మ, సరోజన, ఆయాలు సావిత్రమ్మ, వెంకటమ్మ, రేణుక, ఆనంద్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి

**అర్వపల్లి,జూన్ 11,మన సాక్షి:**

తుంగతుర్తి నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలిచి ప్రజాభిమానం చూరకో0టున్న నాయకుడు తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామ్యూల్ పై అసత్య విమర్శలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుడిపల్లి మధుకర్ రెడ్డి, బైరబోయిన మహారాజ్ ముదిరాజ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, వంగమర్తి పరిసర ప్రాంతాలలో జరుగుతున్న ఇసుక రవాణాను ఆసరాగా చేసుకుని కొంతమంది అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని అన్నారు.ప్రభుత్వ అవసరాల నిమిత్తం, యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్, మరియు ఖమ్మం జిల్లా మున్నేరు వాగు సేఫ్టీ వాల్ నిర్మాణానికి ఇసుక తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించినట్లు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన స్వయంగా ప్రకటించిన తర్వాత కూడా కొంతమంది విమర్శలు చేయడం మంచిది కాదు అన్నారు.ప్రతిపక్ష పార్టీలుగా కానీ కొంతమంది నమ్మకద్రోహు లు చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కన్నా పార్లమెంటు ఎన్నికలలో పెరిగిన ఓట్ల ను చూసి కొంతమంది పిచ్చి పట్టినట్లు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులపై గాని జిల్లా నాయకులపై గాని మండల స్థాయిలోని కార్యకర్తలపై గాని ఆరోపణలు చేసిన దాడులు చేసిన ఊరుకునే సమస్య లేదుఅన్నారు.

## కరెంట్ షాక్ తో పాడి గేదెలు మృతి

**అర్వపల్లి,జూన్ 11,మన సాక్షి:**



వర్షాకాలం సీజన్ ప్రారంభంలో గాలి వానలతో కరెంటు తీగలు తె గిబడి మూగజీవాలు మృత్యువాత పడుతున్నాయి. మంగళవారం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామానికి చెందిన రైతు మన్నే బిక్షం చెందిన రెండు గేదలు ఉయ్యాలవాడ చెరువు దగ్గర విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు తెలిపారు.రెండు గేదెల విలువ 8 0 వేల రూపాయల వరకు ఉంటుందని రైతు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## పాఠశాలలకు ఉచిత దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ

### - ఎంఈఓ నకిరేకంటి రవి

**పెన్ పహాడ్,జూన్ 11,మన సాక్షి:**



మండల కేంద్రంలో వనరుల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉచిత పాఠ్య పుస్తకాలు ,నోటు పుస్తకాలు, యూనిఫామ్ లు పంపిణీ చేసిన మండల విద్యాధికారి నగరికంటి రవి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోట్ పుస్తకాలు సుమారు 15000 , టెక్స్ట్ పుస్తకాలు ఎనిమిది వేలు మొత్తం 23 వేల పుస్తకాలు పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేయడం జరిగింది ఆయన తెలిపినారు. బుధవారం రోజున పాఠశాలల పున ప్రారంభం రోజు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్లు విద్యా కమిటీ మెంబర్లు గ్రామంలో ఉన్న విద్యావేత్తలు పేరెంట్స్ సహకారంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచిత యూనిఫామ్ దుస్తులు అందించాలని పాఠశాలలో పున ప్రారంభం పండుగ వాతావరణం లో ప్రారంభించాలని తెలియజేయడం జరిగింది .ఈ పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకరికంటి రవి, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్, పి శ్రీనివాసులు, సురేందర్ రెడ్డి ,మేకల రాజశేఖర్, సీఆర్పీలు సైదయ్య, వహీద్ ,మరియు నాగు పాల్గొన్నారు

## గృహజ్యోతి పథకం నమోదు చేసుకోవాలి

**కొండమల్లేపల్లి, జూన్ 11, మన సాక్షి:**



కొండ మల్లేపల్లి మండల ప్రజలు గ్రామాలలో గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు (జీరో బిల్) రాని వారు ఎవరైనా ఉంటే మీ యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు బిల్ పేపర్, ప్రజా పాలన రశీదు జిరాక్సులను కొండ మల్లేపల్లి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని కొండ మల్లేపల్లి మండల వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా చౌడమ్మ తల్లి జాతర

**మిర్యాలగూడ, జూన్ 11, మన సాక్షి :**

మిర్యాలగూడ మండలం తక్కెలపాడు గ్రామంలో మంగళవారం శ్రీశ్రీ లింగమంతుల చౌడమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాజీ సర్పంచ్ గుండు నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.



## పండుగ వాతావరణంలో పాఠశాలల ప్రారంభించాలి

**పాఠశాలలో ఏకరూప దుస్తులు, పుస్తకాల పంపిణీ**

**పాఠశాలలు ఆద్దంలా మేరవాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.**

**సూర్యాపేట,జూన్ 11,మన సాక్షి:**




పండుగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు తెలిపారు. మంగళవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సిహెచ్ ప్రియాంకతో కలిసి కలెక్టర్ వెబ్ఎక్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాల పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని పాఠశాలలు ఆద్దంలా మేరవాలి, మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు ఆహ్వానించి పాఠశాలలలో ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలి , పండుగ వాతవరణం కనిపించాలి , మున్సిపల్ పరిధిలోని పాఠశాలలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆహ్వానించి దుస్తులు పుస్తకాలు పంపిణీ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం స్వయం శక్తి సంఘాలతో దుస్తుల కుట్టించి పంపిణీ చేస్తుందని, సంఘాలను ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం వారికి ఈ ఎకరూప దుస్తుల తయారీని వారికి ఇచ్చిందని ఇట్టి విషయాన్ని అన్ని పాఠశాలలో పంపిణీ అనంతరం అందరికీ తెలిసే విధంగా తెలపాలన్నారు. ఎంఈఓ లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, మండల స్పెషల్ ఆఫీసర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. 13వ తారీకున మందిరాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని ఏబీఎంలో అంగన్వాడీలు ఆశ వర్కర్లను ఏ అవగాహన కార్యక్రమంలో పాల్గొని విధంగా చేసి డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల యొక్క లార్వాదశ గురించి వారికి అవగాహన పొందేలా తెలపాలని కలెక్టర్ పేర్కొన్నారు అన్నిచోట్ల మస్కిటో ఫాగింగ్ జరపాలని మహిళా సంఘాల ద్వారా ఆయిల్ బాల్స్ తయారీ చేపట్టాలని దీనికొరకు తకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు బడిబాట కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేపట్టాలని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని , కోంత మంది ఎంపీడీఓ లు సరిగా స్పందిచడంలేదని పిర్యాదులు వస్తున్నాయని జాగ్రత్త విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ విడియే కాన్ఫరెన్స్ లోఆర్ డి ఓ ,తహసీల్దార్ , మ్ ఈ ఓ ,ఎంపీడీఓ ,ఎంపీవో , లు పాల్గొన్నారు..

## మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన డిఆర్డిఓ

**కుల్కచర్ల, జూన్ 11, మన సాక్షి:**



కుల్కచర్ల క్లస్టర్ లోని మహిళ శక్తి కుట్టు కేంద్రానికి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డి ఆర్ డి ఓ శ్రీనివాస్ మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని మహిళ కుట్టు కేంద్రాన్ని పరిశీలించడం జరిగింది. విద్యార్థిని, విద్యార్థుల యొక్క యూనిఫామ్స్ లను కొలతల ప్రకారం మరియు ప్రభుత్వం నుంచి ఇచ్చినటువంటి ఆదేశాల అనుసరిస్తూ యూనిఫామ్స్ కొడుతున్నారా..! లేదా అనే విషయాన్ని టైలరింగ్ చేస్తున్నటువంటి మహిళలతో అడిగి తెలుసుకోవడం జరిగింది. యూనిఫామ్స్ కుట్టేటప్పుడు ఎలాంటి తేడాలు రాకుండా చెప్పినటువంటి విధానంతో కు ట్టాలని సూచించడం జరిగింది.7,8,9,10 తరగతులకు సంబంధించిన విద్యార్థుల యొక్క యూనిఫామ్స్ కుట్టడానికి ఎంతమంది పని చేస్తున్నారు అని తెలుసుకోవడం జరిగింది. బల్క్ కటింగ్ చేయడానికి కటింగ్ మాస్టారుగా మహిళలు ముందుకు రావాలని కోరడం జరిగింది. దీనివల్ల మహిళల యొక్క కుటుంబాలు ఎక్కువగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని తెలియజేయడం జరిగింది. ఆ తర్వాత ప్యాకింగ్ ఏ విధంగా చేస్తున్నారని మహిళలని అడిగి తెలుసుకున్నారు. కుల్కచర్ల మండలంలో మొత్తం యూనిఫార్మ్స్4826 గాను విద్యార్థులు2474, విద్యార్థినిలు2272, ఉన్నారు, వీరికి సంబంధించినటువంటి యూనిఫామ్స్ కుల్కచర్ల మండలంలో సీసీ క్లస్టర్ వారిగా 9 మహిళా శక్తి కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇట్టి యూనిఫార్మ్స్ కుట్టించడం జరిగింది. కుట్టినటువంటి యూనిఫార్మ్స్ ఏక రూప దుస్తులను సంబంధిత స్కూల్ ప్రధానోపాధ్యాయుల కు డి ఆర్ డి ఓ , సెర్ప్ సిబ్బందికి అందరికీ మంగళవారం అన్ని స్కూళ్లకు సంబంధించిన యూనిఫామ్స్ త్వరగా అందజేయలని సూచించడం జరిగింది. అనంతరం శ్రీ శక్తి భవనంలో ఉపాధి హామీ పనులకు సంబంధించి సంబంధిత సిబ్బందితో సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డి పి ఎం రామ్మూర్తి , ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ, ఈసీ, టి ఏ లు,ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది, ఏటీఎం శోభారాణి, సీసీ లు, వివిధ గ్రామాల వివోఏ లు మరియు మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్.పి.ఆర్ పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల ధర్నా

**కొండమల్లేపల్లి, జూన్ 11, మన సాక్షి:**



కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నడిపిస్తున్న ఎస్.పి.ఆర్. ప్రైవేటు పాఠశాలలను రద్దు చేయాలని పాఠశాల దగ్గర విద్యార్థి సంఘాలు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను చేర్చుకుంటున్నారని వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పాఠశాలకు సంబంధించిన అనుమతులు ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు డీఈఓ నుండి ఎలాంటి అనుమతులు రాలేదని అన్నారు. పాఠశాలకు ఫైర్, ఎన్.ఓ.సి, గ్రామపంచాయతీ అనుమతి లాంటివి ఏమి రాకున్నా యాజమాన్యం నడపడం సరైంది కాదని, విద్యాశాఖ అధికారులు యాజమాన్యాల తోటి కుమ్మక్కై విచ్చలవిడిగా అనుమతులు ఇస్తున్నారని, విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. జీవో నెంబర్ 46 ని ప్రకారం యాజమాన్యం అన్ని రకాల అనుమతులు తెచ్చుకోవాలని,అధికారులు వెంటనే స్పందించి పాఠశాలను రద్దు చేయాలని లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వలమల్ల ఆంజనేయులు, ముదిగొండ మురళీకృష్ణ, ఎస్.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామావత్ లక్ష్మణ్ నాయక్, డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఏబీవీపీ జిల్లా నాయకులు అఖిల్, ఆకాష్, సిరాజ్ ఖాన్, విద్యార్థి రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు కేతావత్ బాబురామ్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘంరాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రావత్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేరణ కాంపిటేషన్ రాష్ట్ర స్థాయికి గురుకుల విద్యార్థిని ఎంపిక

## 24 మందికి విజ్ఞాన జ్యోతి స్కార్ షిప్ కు ఎంపిక

**నేలకొండపల్లి, జూన్ 11 మన సాక్షి :**



నే కొండపల్లి మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకు బాలిక పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. 9 వ తరగతి చదువుతున్న కె.గ్రేషిత అనే విద్యార్థిని ప్రేరణ కాంపిటేషన్ లో ఖమ్మం జిల్లా స్థాయి లో ప్రతిభ కనపరిచారు. దీంతో రాష్ట్ర స్థాయి కి ఎంపికైయ్యారు. గుజరాత్ రాష్ట్రంలో జరిగే దేశ స్థాయిలో జరిగే కాంపిటేషన్ కు ఎంపికైనట్లు నే కొండపల్లి గురుకు పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.ప్రమీలా తెలిపారు. అదే విధంగా గురుకు పాఠశాలలో చదివే 24 మంది విద్యార్థినులు విజ్ఞాన జ్యోతి స్కాటఫ్ కు పథకం కు ఎంపికయ్యారు. గురుకులంలో ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేసిన యంపీపీ విద్యార్థు-1-16 మంది, బైపీసీ కి చెందిన 8 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. వీరికి ఒక్కోక్కరికి రూ.12 వే చొప్పున వారి ఖాతాలో జమ చేసినట్లు తెలిపారు. అదే విధంగా ఎంపీపీ మొదటి సంవత్సరం లో రూపశ్రీ 470 మార్కులకు గాను, 166 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఆధ్యాపకు ఉపాధ్యాయులు సమన్వయంతో ముందుకు సాగటం వలన సాధ్యమవుతుందని ఆమె తెలిపారు.

# శిల్పారామంలో నృత్యంగన నాట్యాలయ వార్షిక వేడుకలు

**శేరిలింగంపల్లి (జూన్ 11)మన సాక్షి**



మాదాపూర్లోని శిల్పారామంలో ప్రముఖ కూచిపూడి నృత్యాలయం నృత్యంగన మొదటి వార్షిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ అవార్డు గ్రహీత, కూచిపూడి నాట్య గురువులు పద్మజ రెడ్డి గడ్డం, భారతీయ జనతా పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఆల్క మనోజ్ లు ముఖ్య అతిధులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వార్షిక వేడుకలను ప్రారంభించారు. నృత్యంగన నాట్యాలయ గురువులు అనుహ్య నాయుడు మల్లెపూడి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆమె శిష్య బృందం మూషిక వాహన, ఎదలేర వయ్యారాలు, గణనాయక, బ్రహ్మమురారి, స్వాగతం కృష్ణ, తిరుతిరు జవరాల, ఒకపరికొకపరి, ప్రణవలాయ. దుర్గస్తుతి అంశాలను కూచిపూడి నృత్యరూపకంలో ప్రదర్శించిన తీరు అధ్యాంతం. ఆకట్టుకున్నాయి. అనంతరం గురువులు శిష్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు.ఈ కార్యక్రమంలో మల్లెపూడి నెహ్రూ నాయుడు, మల్లెపూడి వరలక్ష్మి నాయుడు కుమార్తె మల్లెపూడి అనూహ్య నాయుడు లు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో సమస్యలకు శాశ్వత పరిష్కారం

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి (జూన్ 11)మన సాక్షి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధిపనుల కోసం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ శభరీష్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ఈ రోజు గోపన్ పల్లి తాండ, గోపన్ పల్లి,రాజీవ్ నగర్ లలో పర్యటించారు. బస్తీల్లో చేపట్టవలిసిన సిసి రోడ్లు, డ్రైనేజి పైప్ లైన్,వాటర్ పైప్ లైన్ ల ఏర్పాటు కు కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆమె అదేశించారు.అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని అధికారులను అదేశించారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యుఎస్ డీజీఎం శరత్ కుమార్,ఈ ఈ. శ్రీనివాస్, డి ఈ. విశాలాక్షి, టౌన్ ప్లానింగ్ అధికారులు రవీందర్ రావు,రమేష్, హెచ్ఎండబ్ల్యుఎస్ మేనేజర్ అభిషేక్ రెడ్డి, ఏఎంఓహెచ్ నగేష్ నాయక్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు, రాజు,రమేష్,నర్సింగ్ నాయక్,ప్రసాద్,మహేష్,గోవర్ధన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలి

## - ఎమ్మెల్యే బాలు నాయక్

**చింతపల్లి,జూన్ 11,మన సాక్షి:**



ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ పై దృష్టి సారించి పూర్వ వైభవం తీసుకురావాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పలు మండలాలు ఎంఈఓ లు , కస్తూరిబా, మోడల్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో విద్యా వ్యవస్థ పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో, మోడల్ స్కూల్, కస్తూర్బా పాఠశాలల్లో విద్యుత్, టాయిలెట్, త్రాగునీటి సమస్య, ప్రహరి గోడ, తదితర మౌలిక విషయాలపై మండల విద్యాశాఖ అధికారులను, ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఏ ఏ పాఠశాలలో సమస్యలు ఉన్నాయో వాటన్నింటినీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేపిస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో వేలాదిగా మూతబడిన ప్రభుత్వ పాఠశాలకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా, పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కొరత నిత్యంతో పని చేసేందుకు ముందుకు వెళుతుందన్నారు. జాతరకు ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించేందుకు విద్య కోసం అధిక నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపేట వేయనుంది అన్నారు. ప్రతి బాలికల పాఠశాల, కళాశాల, వద్ద ఈవ్ -టీజింగ్ అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ వారికి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. తన సొంత నిధుల నుంచి సీసీ కెమెరాలను కూడా ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

# రాక్షసపాలనకు కూటమితో విముక్తి

**సీఎం చంద్రబాబుకు శుభాకాంక్షలు**

**అవినీతిపరులపై ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలి**

**మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్‌హుస్సేన్**

**మదనపల్లె టౌన్, జూన్ 11, మనసాక్షి :**



రాష్ట్రంలో ఐదేళ్లుగా కొనసాగిన రాక్షసపాలనను కూటమి పేరుతో చంద్రబాబు, పవన్, బీజేపీ నాయకులు త్రిమూర్తులుగా ఏర్పడి విముక్తి కలిగించారని మాజీ మున్సిపల్ చైర్మన్ ముజీబ్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 4వసారి ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడు, మదనపల్లె ఎమ్మెల్యేగా రెండోసారి పదవిని చేపడుతున్న షాజహాన్‌బాషాకు శుభాకాంక్షలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలోనే తీవ్ర ప్రజావ్యతిరేకతను మూటగట్టుకుని, అవినీతి పాలన, కక్ష్యసాధింపులకే పరిమితమైన వైఎస్సార్ సీపీని నేలకరిపించిన రాష్ట్ర ప్రజలందరిని అభినందించారు. ప్రతిపక్షాల విమర్శలను సలహాలుగా స్వీకరించి పాలన నిర్వహించే ప్రభుత్వాలు గతంలో ఉంటే, ప్రతిపక్ష నాయకులపై దాడులు, కక్ష్యసాధింపులు, తప్పుడు కేసులు పెట్టే సంస్కృతి వైఎస్సార్ సీపీకే చెల్లిందన్నారు. పంచాయతీల్లో అక్రమ లేఅవుట్లతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని, ఓపెన్ సైట్ పోతోందని తాను చెపితే, తన వాహనాలను సీజ్ చేయించి, లేఅవుట్ భూమిపట్టాను రద్దుచేయించారన్నారు. కారణం లేకుండానే రెండున్నరేళ్లుగా మెడికల్ షాపును సీజ్ చేశారన్నారు. వైకాపా నాయకులు ఇసుక, లిక్కర్ దందాతో కోట్లు పోగేసుకుని అవినీతి చక్రవర్తులుగా ఎదిగిపోయారన్నారు. మదనపల్లె నియోజకవర్గంలో అవినీతి చేసిన నాయకుల భరతం పడుతానని, అతిచేస్తే తోలుతీస్తానని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా హెచ్చరించడం శుభపరిణామమన్నారు. మండలంలోని లేఅవుట్లకు సంబంధించి గతంలో అక్రమాలకు, అవినీతికి పాల్పడిన అధికారులందరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లె నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా గెలుపొందడంపై సంతోషంగా ఉన్నప్పటికీ, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థిగా పోటీచేసిన మంచి మనిషి, మానవత్వం కలిగిన మాజీ ముఖ్యమంత్రి, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ఓటమి పాలవడం బాధాకరమన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి పాలనలో కలికిరి సర్వతోముఖాభివృద్ధి చెందిందని, ఆయన ఎంపీగా గెలిచి ఉంటే కేంద్రమంత్రిగా రాజంపేట పార్లమెంటరీని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేవాడన్నారు. మదనపల్లె ప్రజల చిరకాల కోరిక బెంగళూరుకడప రైల్వేలైను సాకారమయ్యేదన్నారు.

# విధులకు రాని అంగన్వాడి టీచర్ పై చర్యలు తీసుకోవాలి

**సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం అధ్యక్షుడు కూనపరెడ్డి సంతోష్**

**సూర్యాపేట,జూన్ 11,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22వ వార్డుకు చెందిన అంగన్వాడీ టీచర్ గుండగోని సుజాత విధులకు దుమ్మా కొట్టి షికార్లు చేస్తుందని అటెండెన్స్ లో మాత్రం అన్ని రోజులు విదులకు హాజరైనట్లు సంతకాలు పెట్టడం జరుగుతుందని సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం 2005(ఎన్ జి ఓ) సొసైటీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కూనపరెడ్డి సంతోష్ అన్నారు. మంగళవారం సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం ఎన్జీవో సొసైటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించి అవినీతిపై ఏదైనా ఫిర్యాదులు వస్తే తాము ఆర్టిఐ చట్టం కింద సదరు అధికారులను సమాచారం కోరుతామన్నారు.అలాగే మాకు 22వ వార్డు అంగన్వాడీ కేంద్రంపై ఫిర్యాదులు వచ్చాయని ఈ విషయమే సిడిపిఓ కిరన్మాయినీ మే 30న తగిన సమాచారం ఇవ్వాల్సిందిగా కోరామన్నారు. సదరు అధికారిని తాము అడిగిన సమాచారం లేఖను టీచర్ గుండగోని సుజాతకు పంపించగా నెల 7న ఆమె ఓ ఇద్దరు నాయకులతో తమ రాష్ట్ర కార్యాలయానికి వచ్చి నన్ను చంపుతామని నీకెందుకు సమాచారం ఇవ్వాలని బెదిరింపులకు గురి చేయడంతో పాటు తనపై అక్రమ కేసు బనాయించారని అన్నారు.ఎమ్మెల్సీ స్లిప్పులు అడిగితే ఇవ్వకపోవడంతో తాను ఇదంతా చేస్తున్నానని ఆరోపిస్తునారని నేను 48వ వార్డులో ఉంటానని నాకు 22వ వార్డులో ఎమ్మెల్సీ స్లిప్పులు ఎందుకని అన్నారు. అంగన్వాడి టీచర్ సుజాత విధులకు వెళ్లకుండా ఆయాతో అటెండెన్స్ వేయించుకుంటూ మేనేజ్ చేస్తుందని అలాగే అంగన్వాడీ కేంద్రానికి వచ్చే ఆహార అలాగే అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గుడ్లు బాలామృతాన్ని మాత్రంగా ఇచ్చి మిగతావి తన ఇంటికి తరలిస్తుందన్నారు.గత రెండేళ్లుగా ఇది జరుగుతున్న అధికారులు స్పందించకుండా ఆమెను వెనుకేసుకొరావడం సిగ్గుచేటన్నారు. లిసదరు టీచర్ ఇటీవల గోవాకు వెళ్లగా అటెండెన్స్ లో మాత్రం విధులకు హాజరైనట్లు ఉందని అప్పుడే తాము కేంద్రానికి వెళ్లి పరిశీలించామని అందుకు సంబంధించిన ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయన్నారు. ఐసిడిఎస్ అధికారులు స్పందించి ఐసిడిఎస్ అధికారిని కిరణ్మయిపై చర్యలు తీసుకోవడంతో పాటు అంగన్వాడి టీచర్ సుజాతను విధుల నుంచి తొలగించే వరకు సమాచార హక్కు న్యాయ రక్షణ చట్టం 2005(ఎన్ జి ఓ) సొసైటీ పోరాడుతుంటున్నారు. సమాచార హక్కు చట్టం తరపున మేము అవినీతిపై తిరుగులేని పోరాటం చేస్తామని అధికారులు ప్రజా ప్రతినిధులు ఈ విషయాన్ని అవగాహన చేసుకుని సహకరించాలని కోరారు.

# ప్రజా భవన్ లో సిడి ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం

**చింతపల్లి,జూన్ 11,మన సాక్షి:**




ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు తనకున్న విజ్ఞానంతో పాటల ద్వారా సమాజంలో మార్పు తీసుకువచ్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాదులోని ప్రజా భవన్ లో పాండురంగారావు ఇటీవల చేసిన పాటల సిడిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు సాహిత్యం సాంస్కృతి పైన తన గలంతో రచన ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై ఇటీవల చేసిన ఒక సిడిని ఆవిష్కరించడం జరిగిందని అదేవిధంగా తనపై ఉన్న అభిమానంతో ఈనెల 15న నా జన్మదిన శుభ సందర్భంగా మరో పాటను అందించడం జరుగుతుంది అన్నారు. ఈ పాట సిడి నిర్మాణానికి నిర్మాతగా మర్రిగూడ మండలం నూతనంగా ఎంపికైన ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ సహకారం అందించడం అభినందన నియమన్నారు. పాండురంగారావు సేవా దృక్పథంతో మునుముందు మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని నేడు నిరుపేద విద్యార్థుల కోసం తన ఆట పాట ద్వారా ముఖ్య వ్యక్తుల సహకారంతో ఫౌండేషన్ ఏర్పాటు చేసి దాతల ద్వారా నిధులు స్వీకరించి విద్యార్థులకు సేవలు అందించడం అభినందనీయం అన్నారు. పాండురంగారావు ఫౌండేషన్ ద్వారా చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానన్నారు. అదే విధంగా ఎంపీపీగా నూతనంగా ఎన్నికైన గండికోట రాజమణి హరికృష్ణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను శాలువాతో సన్మానించి వారి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన ఎంపీపీ ని ఉప ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, మర్రిగూడ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# మిజోరం ఇంటర్న్ షిప్ కు మిట్స్ విద్యార్థులు

**మదనపల్లి, జూన్ 11, మన సాక్షి :**



మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , సైన్స్ లో నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) లో మూడవ సంవత్సరము చదువుతున్న 10 మంది విద్యార్థులు మిజోరం యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ)లో 30 రోజుల ఇంటర్న్‌షిప్ ఎంపిక అయినట్లు కలశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. యోగేంద్ర రంగా, బి.సుమంత్ కుమార్ రెడ్డి, ఎన్.పూజిత,మాధవరావు పుచ్చకట్ల, ఏం. భవిత, ఎం.ఇంద్ర కుమార్, జి.బిందుశ్రీ, పి. యాసిన్ ఖాన్బి, పి. రుబీనా మరియు కె. రెడ్డి ప్రసాద్ లు ఈ ఇంటర్న్షిప్ లో ఉన్నట్లు ఆయన అన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ సమయంలో, విద్యార్థులు డేటా సైన్స్ డొమైన్‌లో రియల్ టైమ్ ప్రాజెక్ట్‌లో పని చేస్తారని ఆయన అన్నారు. ఈ విద్యార్థులు నెల రోజుల పాటు ఈ ఇంటర్న్షిప్ లో పాల్గొంటారని ఆయన అన్నారు. యుఎంపిక అయిన విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# అంగరంగ వైభవంగా సాయి బృందావన వార్షికోత్సవం

**శేరిలింగంపల్లి (జూన్ 11)మన సాక్షి**



డివిజన్ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ లో గల శ్రీ సాయి బాబా దేవాలయం 14వ వార్షికోత్సవ మహోత్సవము కార్యక్రమంలో గౌరవ కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతీ స్వామి వారి ఆశీస్సులతో శ్రీ రుద్ర సహిత చండి యాగం నిర్వహించడం జరిగినది.అదేవిధంగా బాబా వారి సేవలో జోషి రాఘవేంద్ర శర్మ (పంతులు) 25 సంవత్సరాలు(సిల్వర్ జూబ్లీ) సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ చేతుల మీదుగా జోషి రాఘవేంద్ర శర్మ స్వర్ణ కంకణ ప్రదానోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జీ తెలుగు శ్రీకరం శుభకారం తేజస్వి శర్మ , హిమాలయ తపస్వి సిద్ద యోగి , రాఘవేంద్ర శర్మ పంతులు , రవీందర్ రావు, రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్, రాగం అభిషేక్ యాదవ్, తిరుమలేష్, గోపాల్ యాదవ్, రాజు, మహేష్, రంజిత్, రవి కిరణ్, ఎంగయ్య గౌడ్, నగేష్, నారాయణ, మల్లికార్జున, దివ్య, కుమారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ కు మంత్రి పదవి ఇవ్వాలి

## మాజీ జెడ్పిటిసి మాసమంజుల భాస్కర్

**చింతపల్లి,జూన్ 11,మన సాక్షి:**



దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గిరిజన ముద్దుబిడ్డ ఎమ్మెల్యే బాలు నాయక్ కు జరగబోయే మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కరులు ప్రభుత్వఅధిష్టానాన్ని కోరారు. మంగళవారం మాల్ వెంకటేశ్వర నగర్ లో విలేకరుల వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను దేవరకొండ నియోజకవర్గంలో ప్రతి గడప గడపకు ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకెళ్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత కల్పించాలని వారు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో కుందూరు రఘువీరారెడ్డికి 60 వేల మెజార్టీ దేవరకొండ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే బాలు నాయక్ సమక్షంలో అందించడం జరిగింది అన్నారు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి సమస్యల పట్ల ఎన్నో పోరాటాలు నిర్వహిస్తూ దేవరకొండ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేసిన వ్యక్తుల్లో బాలు నాయక్ ఒకరన్నారు.ఓ పక్క నియోజకవర్గంలో గిరిజన ప్రజల కోసం, లంబాడి హక్కుల కోసం ముందుండి పోరాడి ప్రభుత్వాల దృష్టికి బాలు నాయక్ తీసుకువెళ్లారన్నారు. ముఖ్యంగా దేవరకొండ నియోజకవర్గం సాగు త్రాగునీటికి అల్లాడుతున్న విషయాన్ని పలుమార్లు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అసెంబ్లీలో సభ దృష్టికి తీసుకెళ్లారన్నారు. ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టి శ్రీశైల సొరంగ మార్గానికి శంకుస్థాపన చేశారన్నారు. ప్రతినిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తున్న ఎమ్మెల్యే బాలు నాయక్ ఎస్టి కోట కింద మంత్రి పదవి ఇచ్చినట్లయితే ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల కోసం వారు ఎల్లప్పుడూ పని చేస్తారన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అడుగుజాడల్లో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయకు నడుచుకుంటూ దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. వారికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే శ్రీశైల స్వరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయిస్తారని వారు పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం లో అత్యధిక శాతం గిరిజనులు ఉన్న ప్రాంతం అన్నారు. రాష్ట్ర రాజధానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న దేవరకొండ నియోజకవర్గానికి ఐటి కంపెనీ లాంటి సంస్థను తీసుకొచ్చినట్లైతే ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల యువజన విద్యార్థులు ఉపాధి పొందుతారు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆడపాల నారాయణ, అండగా హరిప్రసాద్,పిడుగు ప్రభాకర్, శ్రీను, గోపి, జంగయ్య , మల్లేష్ పందు, తదితరులు పాల్గొన్నారు.

# కాంపిటేటివ్ ఎగ్జామ్స్ పై అవగాహన.

## విద్యార్థులు సెల్ఫోన్ వినియోగం తగ్గించుకోవాలి. ఏఎస్ఐ శ్రీదేవి.




**నారాయణపేట టౌన్, జూన్ 11 మనసాక్షి :-**

జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకుజిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు షీ టీం పోలీసులు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల జరిగే అనర్థాలు, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవింగ్, డయల్ 100, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఉన్నత ఉద్యోగాల అవకాశాలు, కాంపిటేటివ్ ఎగ్జామ్స్ లో ఎలా ప్రిపేర్ అవ్వాలి మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ. శ్రీదేవి మాట్లాడుతూ... విద్యార్థులు అధికంగా సెల్ఫోన్ వినియోగం వల్ల సమయం, డబ్బు నష్టపోవడం జరుగుతుంద నీ ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్స్ మొదలగు వాటికి దూరంగా ఉండాలని, సామాజిక మధ్యమాలైన అయిన ఫేస్బుక్, వాట్సప్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ మొదలగు వాటిలో ఎక్కువ సమయం గడిపి కాలని వృధా చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. సెల్ఫోన్ కు అడాప్ట్ కారాదని సూచించారు. అలాగే సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరాల గురించి తోటి స్నేహితులకు అవగాహన కల్పించాలని ఎవరైనా సైబర్ నేరాలకు గురైతే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. విద్యార్థులు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలను నడపరాదని, అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ద్విచక్ర వాహనాలు నడిపే సమయంలో హెల్మెట్ వినియోగించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల ఆర్థికంగా నష్టపోవడం జరుగుతుందని, విచక్షణ కోల్పోయి అనేక నేరాలకు పాల్పడడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, షి టీమ్ పోలీసులు బాలరాజు, సమీన, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

**గజ్వేల్,మర్కుక్,జూన్11,మనసాక్షి**



సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండలంలోని శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవాలు మర్కుక్ గ్రామ పురోహితులు మాధవ శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.మహంకాళి అమ్మవారి ఉత్సవాలను ఉద్దేశించి గ్రామ పురోహితులు మాధవ శర్మ మాట్లాడుతూ పూర్వకాలంలో మొర్సు వంశస్థులు వారి పొలంలో వ్యవసాయం చేస్తుండగా భూగర్భంలో ఉన్నటువంటి అమ్మవారి విగ్రహం బయటపడింది.అనంతరం గ్రామ పెద్దలు చెప్పినటువంటి మాట మేరకు మర్కుక్ గ్రామంలో భావానంద స్వామి యొక్క శిష్యులైనటువంటి బుచ్చి రామ్ రెడ్డి స్వామివారి ని అడిగేసరికి వారి సూచన మేరకు దొరికినటువంటి విగ్రహాన్ని అదే పొలంలో చర ప్రతిష్ట కావించమని తెలిపారు.వారి సూచన మేరకు ఇప్పటివరకు 50 సంవత్సరాలు పూర్తయినటువంటి తరుణంలో మళ్లీ అదే విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్ది నూతన దేవాలయాన్ని నిర్మించి పున ప్రతిష్ట చేశారు.ఎంతో మహిమగల విగ్రహం దొరకడం చేత మహంకాళి అమ్మవారిని ప్రతిష్ట చేయడం జరిగింది అని అన్నారు.చాలా కాలం నుండి ఎంతో వైభవంగా ఊరేగింపుతో బోనాల ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.అదే తరుణంలో చాలా కాలం తర్వాత ఆ గుడి శిదిలం కావడం అనేటువంటిది జరిగింది.వాళ్ల కుమారులు మొర్సు వంశస్థులు సంకల్పించుకొని ఇదే మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మా తాత అయినటువంటి బుచ్చిరాం రెడ్డి నిర్మించారు కాబట్టి మేము కూడా వైభవపీతంగా అమ్మవారిని ప్రతిష్ట కార్యక్రమాన్ని చేసుకుందామని సత్సంకల్పం చేత అమ్మవారికి పాలాభిషేకం చండీయాగం పండితుల మధ్య వేదమంత్రాలతో అత్యంత వైభవంగా ప్రతిష్ట చేయడం జరిగింది.శ్రీ మహంకాళి అమ్మవారు ఎంతో మహిమాలతో కలదని భక్తుల ప్రగాఢ విశ్వాసం.భక్తులు కోరుకున్న కోర్కెలను తీర్చే అమ్మవారు శ్రీ మహంకాళి అమ్మవారని ఆలయ అర్చకులు తెలిపారు.మర్కుక్ గ్రామ పరిసర ప్రాంత ప్రజలు శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి ప్రథమ వార్షికోత్సవ ఉత్సవాలలో పెద్ద ఎత్తున పాల్గొన్న వారికీ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాధవ శర్మ,కార్తీక పంతులు,శేషి పంతులు,శంకర్ రెడ్డి, నరసింహారెడ్డి,విభీషణ్ రెడ్డి,రాంరెడ్డి,ప్రశాంత్ రెడ్డి,కిషోర్ రెడ్డి,లక్ష్మారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,మొర్సు వంశస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అపన్న హస్తం అందించి న కొలుమూల ఫౌండేషన్

**పెద్దపల్లి జిల్లా ధర్మారం జూన్ 11 మనసాక్షి (ప్రతినిధి)**



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం చామనపల్లి గ్రామానికి చెందిన మాటేటి భాగ్యలక్ష్మి కి అనారోగ్యంతో హైదరాబాద్ నేమ్స్ ఆసుపత్రిలో చేరగా భాగ్యలక్ష్మి బంధువులు చరవాణి ద్వారా విషయం దామోదర్ యాదవ్ కి తెలుపగా వెంటనే స్పందించి తాత్కాలికంగా వైద్య ఖర్చులకోసం 10000 ఆర్థిక సాయం కొలుముల దామోదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భర్త మాటేటి స్వామికి పదివేల రూపాయలు నగదు ఆర్థిక సహాయాన్ని ఫౌండేషన్ ఇంచార్జి వేల్పుల నాగరాజు హైదరాబాద్ నేమ్స్ హాస్పిటల్లో అందజేశారు.

# ప్రజల సమస్యలకు పరిష్కారం చూపిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**పెద్దపల్లి ధర్మారం జూన్ 11 సాక్షి ప్రతినిధి**



ఈరోజు ధర్మారం పర్యటనలో భాగంగా ధర్మారం ఎంపీడీవో కార్యాలయంలో గౌరవ ప్రభుత్వం విప్పు ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ప్రజల నుండి వినతులు స్వీకరించి అప్పటికప్పుడు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి సమస్యలకు పరిష్కారం చూపెట్టడం జరిగింది .మండలంలోని పలు అభివృద్ధి పనులు అన్ని సమస్యలుకు వాటి సంబంధిత శాఖల అధికారులకు ఉంచడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి కాడ సూర్యనారాయణ నాయకులు ప్రజలు పాల్గొన్న.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

# గంజాయి పై ఉక్కు పాదం..!

## మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు

**మన సాక్షి , జూన్ 11, మిర్యాలగూడ**

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు హెచ్చరించారు. మంగళవారం స్థానిక పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంటు, మండలి ఎన్నికల అనంతరం ఆకతాయిలను అదుపు, గంజాయి, గుట్కా విక్రయాలపై దృష్టి సారిస్తామన్నారు. గత కొన్ని రోజుల క్రితం మిర్యాలగూడ రోడ్లపై ఆకతాయిలు కొట్టుకోవడం వెనుక రౌడీ షీటర్లున్నారని గమణించామని వారిపై 3 కేసులు నమోదు చేశామని తెలిపారు. రౌడీ షీటర్ల పై ప్రత్యేక టీములతో శోధన చేస్తున్నామని గంజాయి రవాణా చేసినా, అమ్మినా, సేవించినా వారిపై కూడా కేసులు నమోదు చేస్తామని, కఠిన శిక్షలు పడేలా చేస్తామని ఆయన చెప్పారు. గంజాయి పై ఉక్కు పాదం మోపనున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న రౌడీ షీటర్లు గొడవలకు దిగితే పిడి యాక్టు కింద కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు. పట్టణంలో రాత్రి 11 గంటల అనంతరం దుకాణాలు, హోటల్స్, టీ మూసి వేయాలని కోరనున్నట్లు తెలిపారు. త్వరలోనే కళాశాలలు, పాఠశాలల పునఃప్రారంభం అవుతున్నాయని ఈవ్ టీజింగ్, మహిళలను వేధించే వారిపై నిఘా పెట్టనున్నామని తెలిపారు. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు పూర్తి కాగానే ట్రాఫిక్ మెరుగు పరచడానికి చర్యలు తీసుకుంటామని, దుకాణదారులు, తీసుకోవాలని ఫుట్ పాత్ దుకాణదారులు రోడ్డు పై రాకుండా హద్దులు పెడతామన్నారు. అదే విధంగా నార్కట్పల్లి- అద్దంకి, కోదాడ - జడ్చర్ల జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా ఆక్సిడెంట్ జోన్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్స్, స్టికర్స్ అతికించి తగుజాగ్రత్తలు తీసుకుంటామని చెప్పారు. పోలీస్ చట్టాన్ని, శాంతిభద్రతలను పకడ్బందీగా అమలు పరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు.సమావేశంలో మిర్యాలగూడ ఒన్, టూ టౌన్, రూరల్ సిఐలు జి.సుధాకర్, పి.నాగార్జున, కె. వీరబాబు, ఎస్ఐలు నగేష్. శీనునాయక్, రాంబాబు, శేఖర్, విజయ్ కుమార్, శోభన్ బాబు, ఇరుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మిర్యాలగూడ, జూన్ 11, మన సాక్షి :**



మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నియోజకవర్గం వ్యాప్తంగా 40 మందికి అర్హులైన వారికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ప్రారంభం రోజే యూనిఫామ్, పుస్తకాలు అందించాలి.

**నేలకొండపల్లి, జూన్ 11 మన సాక్షి :**

ప్రభుత్వ పాఠశాలలను బుధవారం ఘనంగా ప్రారంభించాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.రాములు సూచించారు.మండల విద్యా వనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... మండలం లోని ప్రభుత్వ పాఠశాలల పున ప్రారంభం ను అంగరంగ వైభవంగా పండుగ వాతావారణంలో ప్రారంభించాలని సూచించారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభం చేపట్టాలని అన్నారు. విద్యార్థుల కు ప్రారంభం రోజునే ఏకరూప దుస్తులు. పుస్తకాలను అందించాలని సూచించారు. పాఠశాలల ను అందంగా అలంకరించాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను శర వేగంగా పూర్తి చేయాలని - ఆదేశించినట్లు పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం.చేసుకోవాలని సూచించారు. బడిబాట కార్యక్రమం కు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు ప్రసాద్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : డిఎస్పీ రెహమాన్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 11, మనసాక్షి ,**




కొత్తగూడెం పట్టణంలోని మతపెద్దలతో శాంతి సమావేశాన్ని ఏర్పాటు చేసిన వన్ టౌన్ పోలీసులు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు రాబోయే బక్రీద్ పండుగ నేపథ్యంలో కొత్తగూడెం పట్టణంలోని మత పెద్దలతో కొత్తగూడెం 1టౌన్ పోలీసులు పీస్ కమిటీ మీటింగ్ ను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలను ప్రజలంతా ప్రశాంత వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.మత విద్యేషాలను రెచ్చగొట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.కుల మతాలకతీతంగా ప్రతి ఒక్కరూ సోదరుభావంతో పండుగలను జరుపుకోవాలని సూచించారు.మత విద్వేషాలకు సంబంధించి ఎక్కడైనా గొడవలు జరిగితే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ కరుణాకర్,ఎస్సైలు రవి,విజయ కుమారి మరియు తదితరులు పాల్గొన్నారు.

# డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయండి.

**నేలకొండపల్లి, జూన్ 11 మన సాక్షి:**



ఖమ్మం డివిజనల్ స్థాయి క్రికెట్ పోటీలను విజయవంతం చేయాలని నిర్వహకులు గట్టిగుండ్ల విజయ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో ఆయన మాట్లాడారు... మండలం లోని నాచేపల్లి యువజన డివిజనల్ స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో యువతలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తి ని వెలికితీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 13 న నాచేపల్లి లో క్రికెట్ పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతి రూ.22,222, (ముత్తినేని వీరయ్య), రెండవ బహుమతి రూ.15,555 (ముంద్రా నాగప్రసాద్), మూడో బహుమతి రూ.11,111 (అమ్మ చారిటబుల్ ట్రస్టు) నాల్గోవ బహుమతి రూ.5,555, (కాలపంగు బాబురావు), బెస్ట్ బ్యాట్స్ మన్ రూ.1000, (జీ.విజయ్), బెస్ట్ బౌలర్ రూ.1000( బండి రామారావు) లు అందిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 9505133745, 9347605971 నెంబర్ల ను సంప్రదించాలని కోరారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.